జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

సంపుటి 15 సంచిక 107 విశాఖపట్నం శనివారం 24 డిసెంబరు 2022 8 పేజీలు వెల : 5.00

## వైఎస్సార్ జిల్లాలో...

# జగన్ మూడు రోజుల పర్యటన

### కమలాపురంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

### అమీన్ పీర్ దర్గాను దర్శించుకోవడం అదృష్టం.. జగన్



కడప: కమలాపురం బహిరంగ సభలో సీఎం జగన్ పర్యటించారు. కాగా కమలాపురం నియోజకవర్గం లో పలు ప్రారంభోత్సవాలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. కమలాపురంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం.. దేవుడు ఆశీస్సులతో అందరికీ మంచి చేస్తున్నా.. వైఎస్సార్ జిల్లాకు కృష్ణా నీటిని తీసుకురావడానికి మహానేత వైఎస్సారే కారణం.. గాలేరు-నగరిని తీసుకొచ్చేందుకు వైఎస్సార్ ఎంతో కృషి చేశారు.. మహానేత వైఎస్సార్ కృషితోనే గండికోట ప్రాజెక్టును పూర్తి చేశాం.. గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టలు నిలిచిపోయాయి..గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ జిల్లాలో మూడు రోజులపాటు (డిసెంబర్ 23, 24, 25) పర్యటిస్తున్నారు. అందులో భాగంగానే శుక్రవారం సీఎం జగన్ వైఎస్సార్ కడప జిల్లాకు చేరుకున్నారు. జిల్లాలో మూడు రోజుల పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టులు నిలిచిపోయాయి .. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను పట్టించుకోలేదన్నారు జగన్. రూ. 550 కోట్లతో బ్రహ్మంసాగర్ లైనింగ్ పనులు చేపట్టాం..మేం వచ్చాకే చిత్రావతి ప్రాజెక్టులో నీటిని నిల్వ చేశాం.. కొప్పర్తిలో ఇండస్ట్రీయల్ పనులకు శంకుస్థాపన చేశాం.. ఇండస్ట్రీయల్ పార్క్ పూర్తయితే 2 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు.

**అమీన్ పీర్ దర్గాను దర్శించుకోవడం అదృష్టం.. సీఎం జగన్**

మత సామరస్యానికి ప్రతీకగా, మహిమాన్విత సూఫీగా వెలుగొందుతున్న అమీన్ పీర్ దర్గాను సందర్శించడం తన అదృష్టంగా, పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆనందాన్ని వ్యక్తం చేశారు. మధ్యాహ్నం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కడప అమీన్ పీర్ (పెద్ద దర్గా) దర్గాను సందర్శించి ప్రభుత్వ లాంఛనాలతో పూల చాదర్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు జిల్లా ఇంచార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, నగర మేయర్ సురేష్ బాబు, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, కడప నగర పాలక కమీషనర్ జి.ఎస్.ఎస్.ప్రవీణ్ చంద్, వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్ ఉద్యోగాలకు వయోపరిమితి పెంపు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిరుద్యోగులకు జగన్ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఇటీవల విడుదల చేసిన 6,511 పోలీసు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు రెండేళ్ల పాటు వయసు పొడిగిస్తూ ఏపీ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం (డిసెంబర్ 23) నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తాజాగా విడుదల చేసిన పోలీస్ ఉద్యోగాలకు వయోపరిమితి సడలింపుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనుమతి ఇచ్చారు. కానిస్టేబుల్ అభ్యర్థుల వినతి మేరకు సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 6,511 ఎస్ఐ, రిజర్వ్ సబ్‌ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్, ఏపీఎస్‌పీ రిజర్వ్ సబ్‌ఇన్స్‌పెక్టర్ పోలీసు నియమకాలకు డిసెంబర్ 28, జనవరి 18 తేదీల్లో దరఖాస్తు ప్రక్రియ ముగియనుంది.

### షెడ్యూల్ కంటే ముందే పార్లమెంట్ ఉభయసభలు నిరవధిక వాయిదా



న్యూఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ కంటే ముందే ముగిశాయి. ఇవాళ పార్లమెంట్ ఉభయసభలను సభాపతులు నిరవధికంగా వాయిదా వేశారు. ఇటీవల జరిగిన లోక్‌సభ బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో.. షెడ్యూల్ కంటే ముందే పార్లమెంట్ శీతాకాల సమావేశాలను ముగించాలని నిర్ణయించారు.షెడ్యూల్ ప్రకారం ఈ నెల 29 వరకు పార్లమెంట్ వింటర్ సెషన్ కొనసాగాల్సి ఉండగా.. ఈ నెల 23ననే సెషన్‌ను ముగించాలని బీఏసీలో డిసైడ్ చేశారు. ఆ మేరకు ఇవాళ లోక్‌సభ, రాజ్యసభ నిరవధికంగా వాయిదాపడ్డాయి. ఈ నెల 7న ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యపై ప్రధానంగా చర్చకు పట్టుబట్టాలని ప్రతిపక్షాలు నిర్ణయించుకున్నాయి. అయితే, డిసెంబర్ 9న అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్ వాస్తవాధీన రేఖ వెంబడి భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణ చెలరేగడంతో.. అదే అంశంపై పార్లమెంట్ ఉభయసభలు దద్దరిల్లాయి. ఘటనపై ప్రభుత్వం ఉభయసభల్లో ప్రకటనలు చేసి చేతులు దులుపుకోగా.. ప్రతిపక్షాలు మాత్రం సమగ్ర చర్చ జరగాలని పట్టుబట్టాయి. ప్రభుత్వం చర్చకు అంగీకరించకపోవడంతో నిత్యం రభస కొనసాగింది. చివరికి ఉభయసభలు నిరవధికంగా వాయిదాపడ్డాయి.

## బీసీ వర్గాలతో...

# టీడీపీ ఆత్మీయ సమావేశం

### హాజరైన చంద్రబాబు.. బీసీల కోసం ప్రత్యేక ప్రణాళిక





రాజాంలో బీసీ వర్గాలతో టీడీపీ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. కాగా ఈ సమావేశానికి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు హాజరైయ్యారు. టీడీపీ ఆవిర్భావం ముందు ఆవిర్భావం తరువాత బీసీల జీవితాలను చూడాలని పేర్కొన్నారు. టీడీపీ ఆవిర్భావంతో రాజకీయంగా, సామాజికంగా బీసీ వర్గాల్లో మార్పులు వచ్చాయని తెలిపారు. 50 శాతం పైగా ఉన్న బీసీలను ఆర్థికంగా పైకి తీసుకురావాలని టీడీపీ ప్రణాళికలు రూపొందించి అమలు చేసిందని వెల్లడించారు. నాడు కేంద్రంలో ఒక్కటే మంత్రి పదవి వస్తే దాన్ని బీసీ వర్గానికి చెందిన ఎర్రంనాయుడుకి ఇచ్చిన చరిత్ర టీడీపీదని వివరించారు. అయ్యన్నపాత్రుడు, యనమల రామకృష్ణుడు, కె.ఇ. కృష్ణమూర్తి, దేవేందర్ గౌడ్ వంటి బీసీ నేతలకు పదవులు ఇచ్చింది టీడీపీనే అని చంద్రబాబు ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ హయాంలోనే బీసీ కమిషన్ ఆవిర్భించింది తెలిపారు. బీసీలలో వంశపారంపర్య కులవృత్తులు, చేతి వృత్తులు వచ్చాయి. అందుకే వారి కోసం ప్రత్యేక పథకాలు తెచ్చి ఆర్థికంగా పైకి తీసుకువచ్చాం. కల్లుగీత కార్మికుల జీవితాలు చాలా దారుణంగా ఉండేవి. ప్రమాదం జరిగితే ఎవరూ ఆదుకునే వారు కాదు కానీ టీడీపీ వచ్చిన తరువాత వారిని ఆదుకున్నాం. టీడీపీ వచ్చిన తరువాత కల్లుగీత కార్మికులకు 20 శాతం ప్రభుత్వ మద్యం షాపులు కేటాయిస్తాం. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులకు పెట్రోల్ డీజిల్ సబ్సిడీ ఇచ్చి ఆదుకునేవాళ్లం. చేపలవేట విరామంలో మత్స్యకార కుటుంబాలకు బియ్యం, సరుకులు ఇచ్చి సహాయం చేశాం. మత్స్య కారుల కోసం ఆధునిక బోట్లు అందుబాటులోకి తెచ్చింది టీడీపీయే.విశ్వబ్రాహ్మణల పరిస్థితి రాష్ట్రంలో మరింత దారుణంగా ఉంది. ఒకప్పుడు రికవరీ పేరుతో వీరిపై తప్పుడు కేసులు పెట్టేవారు. మంగళసూత్రం తయారైన తర్వాతే ముహూర్తం పెట్టుకునే పరిస్థితి నాడు ఉండేది. విశ్వబ్రాహ్మణులకు అంత డిమాండ్ ఉండేది. బీసీలలో అన్ని వృత్తుల వారూ ఆర్థికంగా దెబ్బతిన్నారు. బీసీలలో 140 కులాలు ఉన్నాయి. వారందరినీ ఆదుకుంటాం. వీటి కోసమే 54 బిసి సాధికార కమిటీలు వేశాం. బీసీల పథకాలకు డబ్బులు లేవు కానీ సాక్షి పేపర్ కు ప్రకటనల కోసం మాత్రం వందల కోట్లు ఇస్తున్నారు. స్కూళ్లలో సాక్షి పేపర్ తప్ప మరో పేపర్ లేదని స్వయంగా కోర్టు ఆక్షేపించింది. ఉత్తరాంధ్రంలో ఇప్పుడు జగన్ ఎవరిని పెట్టారు సాయిరెడ్డి, సుబ్బారెడ్డి పెత్తనం ఏంటి? దీనిపై బొత్స ఎందుకు అడగలేకపోతున్నాడు? జగన్ కంటే ముందు పీసీసీ అధ్యక్షుడు అయిన బొత్స ఎందుకు ప్రశ్నించలేకపోతున్నారు.. మంత్రిగా ఉన్న అధర్మాన ఏం చేస్తున్నాడు..

(మిగతా 2లో..)

### కైకాల సత్యనారాయణ మృతి పట్ల సిఎం సంతాపం



అమరావతి : బహుముఖ కళాకారుడు, మాజీ లోక్‌సభ సభ్యుడు కైకాల సత్యనారాయణ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. పురాణాల నుంచి క్రైమ్ థ్రిల్లర్స్ వరకు స్పష్టమైన వ్యక్తీకరణలతో విభిన్న పాత్రలను అలవోకగా పోషించిన మహోన్నత వ్యక్తిగా కైకాలను సిఎం జగన్ ప్రశంసించారు. నటుడిగా సుదీర్ఘకాలం సేవలందించిన కైకాలది తెలుగు చిత్ర సీమలో ప్రత్యేక స్థానం అంటూ కొనియాడారు. కైకాల మరణం తెలుగు ప్రజలకు తీరని లోటు అన్నారు. ఈ సందర్భంగా కైకాల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సిక్కింలో ఘోర రోడ్డు ప్రమాదం..

### 16 మంది జవాన్‌లు దుర్మరణం



గ్యాంగ్‌టక్: ఈశాన్య రాష్ట్రం సిక్కింలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జవాన్‌లతో వెళ్తున్న ఆర్మీ ట్రక్కు ఓ మూల మలుపు వద్ద అదుపు తప్పి లోయలోపడింది. ఈ ప్రమాదంలో 16 మంది జవాన్‌లు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. పలువురు జవాన్‌లకు గాయాలయ్యాయి. ప్రమాదం గురించిన సమాచారం అందిన వెంటనే రెస్క్యూ టీమ్స్ హుటాహుటిన అక్కడికి చేరుకున్నాయి.స్థానిక పోలీసులతో కలిసి సహాయక చర్యలు చేపట్టాయి. ట్రక్కు చాటేన్ నుంచి తంగూకు వెళ్తుండగా జెమా ప్రాంతంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రెస్క్యూ బృందాలు గాయపడ్డ జవాన్‌లను, మృతదేహాలను బస్సు నుంచి వెలికి తీస్తున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం వెంటవెంటనే ఆస్పత్రులకు తరలిస్తున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల్లో ముగ్గురు ఆర్మీ అధికారులు, 13 మంది సైనికులు ఉన్నారని ఆర్మీ ఉన్నతాధికారులు వెల్లడించారు.

**జవాన్‌ల మృతికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సంతాపం**

సిక్కిం రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఆర్మీ జవాన్‌లకు భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంతాపం తెలిపారు. జవాన్‌ల మరణవార్త తనను బాగా కలచివేసిందన్నారు.



దేశ రక్షణ కోసం పాటుపడుతున్న జవాన్‌లు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం చాలా బాధించిందని పేర్కొన్నారు. మరణించిన జవాన్‌ల కుటుంబ సభ్యులకు రాజ్‌నాథ్ సింగ్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన జవాన్‌లు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 8886911944
TS : 76600 27678, 88860 90484

# కైకాల సత్యనారాయణ ప్రస్థానం..

## మరో సినీ దిగ్గజం భువినుండి దివికి ఎగిసింది.. సీనియర్ నటుడు..




కైకాల సత్యనారాయణ ఉదయం హైదరాబాద్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు.. సినీ నటుడి గానే కాదు.. పార్లమెంట్ సభ్యుడిగా ఆయన సేవలు అందించారు.. తన 60 సంవత్సరాల సినీజీవితంలో 777 సినిమాల్లో నటించారు.. ఒక నటుడిగా అతను పౌరాణిక, సాంఘిక, చారిత్రక, జానపద పాత్రలు పోషించారు.. హాస్య, ప్రతి నాయక, నాయక, భూమికలెన్నిటినో పోషించాడు. తాను పోషించిన వైవిధ్యమైన పాత్రలకు గుర్తుగా అతను నవరస నటనా సార్వభౌమ అనే బిరుదు పొందాడు. తెలుగు సినీ పరిశ్రమలో ఎస్వీ రంగారావు తర్వాత అలాంటి వైవిధ్య భరితమైన పాత్రలు పోషించిన వారిలో కైకాల ఒకరు.. 1959లో సిపాయి కూతురు అనే చిత్రంతో సినీరంగప్రవేశం చేసిన కైకాలకు సంబంధించిన ప్రస్థానంలోకి వెళ్తే.. కృష్ణా జిల్లా బంటుమిల్లి గ్రామంలో 1935 జులై 25న జన్మించారు కైకాల సత్యనారాయణ.. గుడివాడ కళాశాల నుంచి పట్టభద్రుడైన ఆయన.. 1960 ఏప్రిల్ 10న నాగేశ్వరమ్మను వివాహం చేసుకున్నారు.. కైకాలకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు.. తన మనవళ్లలో ఒకరిని నటవారసుడిగా చూడాలనేది కైకాల కోరిక.. నవరస నటనా సార్వభౌముడిగా ప్రఖ్యాతిగాంచిన కైకాల.. ఐదు దశాబ్దాలుగా చిత్ర పరిశ్రమలో తన ప్రయాణాన్ని కొనసాగించారు.. 777 చిత్రాల్లో నటించి మెప్పించారు.. కైకాల సత్యనారాయణ నటించిన మొదటి చిత్రం సిపాయి కూతురు కాగా.. ఆయన నటించిన చివరి చిత్రం సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన మహర్షి.. పౌరాణిక, సాంఘిక, చారిత్రక, జానపద చిత్రాల్లోఎన్నో పాత్రలు పోషించిన కైకాల.. 28 పౌరాణిక, 51 జానపద, 9 చారిత్రక చిత్రాల్లో నటించారు.. 200 మందికిపైగా దర్శకులతో పనిచేశారు. 100 రోజులు ఆడిన కైకాల నటించిన చిత్రాలు 223 ఉన్నాయి.. అర్ధశతదినోత్సవాలు జరుపుకున్న సినిమాలు 59.. సంవత్సరం ఆడిన చిత్రాలు 10 ఉన్నాయి.. ఇంటర్ రెండో సంవత్సరంలో నాటకరంగంలో ప్రవేశం చేశారు కైకాల.. నాటక రంగ అనుభవంతో సినిమాల్లో వేషం కోసం మద్రాసు వెళ్లిన ఆయనకు నటుడిగా గుర్తించారు డి.ఎల్.నారాయణ.. తొలి సినిమాతోనే కథానాయకుడి అవకాశాన్ని అందుకున్న కైకాల.. సిపాయి కూతురు చిత్రంతో కథానాయకుడిగా తెరకు పరిచయం అయ్యారు.. కైకాలకు ఎన్టీఆర్ పోలికలు కలిసివచ్చాయి.. కైకాలను ఎన్టీఆర్ కు నకలుగా భావించారు పరిశ్రమ పెద్దలు.. సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణి చిత్రంలో తొలిసారిగా ఎన్టీఆర్ తో కలిసి తెరను పంచుకున్నారు.. విఠలాచార్య దర్శకత్వంలో తొలి ప్రతినాయకుడి వేషం వేసిన కైకాల.. కనకదుర్గ పూజ మహిమ చిత్రంలో తొలిసారి ప్రతినాయకుడి పాత్ర పోషించారు. అయితే, ఎన్టీఆర్ అగ్గిపిడుగు చిత్రంతో కైకాల సినీ జీవితం మలుపుతిరిగింది.. ఎన్టీఆర్ తో కలిసి 101 చిత్రాల్లో నటించారు.. ఎన్టీఆర్ తో పోరాట సన్నివేశాల్లో పోటాపోటీగానటించి మెప్పించారు కైకాల.యమగోల, యమలీల చిత్రాల్లో యముడిగా అలరించారు కైకాల .. పౌరాణికాల్లో రావణుడు, దుర్యోధనుడు, యముడు, ఘటోత్కచుడు పాత్రల్లో ఆయన జీవించారు.. సాంఘిక చిత్రాల్లో రౌడీ, తండ్రి, తాత పాత్రల్లో నటించి మెప్పించారు. రమా ఫిల్మ్ ప్రొడక్షన్ సంస్థను స్థాపించిన కైకాల.. కొదమ సింహం, బంగారు కుటుంబం, ముద్దుల మొగుడు లాంటి చిత్రాలను నిర్మించారు.. 1994లో బంగారు కుటుంబం చిత్రానికి నంది పురస్కారం అందుకున్నారు. 2011లో రఘుపతి వెంకయ్య పురస్కారంతో ఆయనను సత్కరించారు.. ఇక, 1996లో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన కైకాల సత్యనారాయణ.. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మచిలీపట్నం నుంచి లోక్ సభకు ఎన్నికయ్యారు.. తొలి రోజుల్లో ''రాముడు-భీముడు' వంటిఎన్.టి.ఆర్. ద్విపాత్రాభినయ చిత్రాలలో ఆయనకు డూప్ గా నటించారు.. కైకాల మృతితో సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది.. సినీ, రాజకీయ ప్రముఖులు.. ఆయనకు నివాళులర్పిస్తున్నారు.. కైకాలతో వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటున్నారు.

## సాక్షి క్రికెట్ టోర్నమెంట్ కి సెలెక్ట్ అయిన టీం కి మొక్క రూపానంద్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా కిట్టు పంపిణీ



రైల్వే కోడూరు :అన్నమయ్య (జిల్లా) రైల్వే కోడూరు నియోజకవర్గం.చిన్న ఓరంపాడు పంచాయితీ నందు పాలకొండ్రాయ డిగ్రీ కాలేజ్ లో సాక్షి క్రికెట్ టోర్నెంట్లో సెలక్ట అయినా వారికి సుమారు లక్ష రూపాయల విలువైన క్రికెట్ కిట్ ను ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా, ముక్కా సాయి వికాస్ రెడ్డి గారి అధ్వర్యంలో క్రికెట్ కిట్ ను అందించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ డివిజన్ రైల్వే బోర్డు మెంబర్ తల్లేం భరత్ కుమార్ రెడ్డి , పాలకొండ్రాయ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ శివ ప్రసాద్ , బత్తెన వేణుగోపాల్ రెడ్డి ,చిన్న ఓరంపాడు సర్పంచ్ సిద్ధమ్మ పెంచలయ్య, చంద్ర మోహన్ రెడ్డి, ముక్కావారిపల్లి సర్పంచ్ అరవ శ్రీధర్ పాల్గొనడం జరిగింది.

## నవీన్ బాబు పై జరిగిన దాడిని ఖండిస్తూ.. నవీన్‌ను పరామర్శించిన టిడిపి నాయకులు



ఎన్టీఆర్ జిల్లా .గన్నవరంనియోజకవర్గ0 టి ఎన్ టి యు సి కార్యదర్శి కంతేటి నవీన్ బాబు పై జరిగిన దాడిని ఖండిస్తూ నున్న గ్రామంలోని తన ఇంటి వద్ద నవీన్ పరామర్శించిన రాష్ట్ర అధ్యక్షులు గొట్టముక్కల రఘు రామ రాజు మాట్లాడుతూ నున్న గ్రామ సర్పంచ్ భర్త అయిన వైసిపి నాయకుడు శ్రీనివాసరావు వికలాంగుడైన టి ఎన్ టి యు సి నాయకుడు నవీన్ బాబు ని కొట్టడం దారుణమైన చర్య. ఎవరూ లేనప్పుడు వికలాంగుడైన నవీన్ కొట్టడము కాదు వైసీపీ నాయకులకు దమ్ముంటే ఇప్పుడు చెయ్యి వేయండి అని సవాల్ చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి నవీన్ బాబు కుటుంబాన్ని వేదిస్తూనే వున్నారు . శ్రీనివాసరావు భార్య పంచాయతీ ప్రెసిడెంట్ అయిన తరువాత పంచాయతీలో పని చేస్తున్న నవీన్ బాబు తల్లి ని తండ్రిని వివిధ రకాల కారణాలు చూపించి పనిలో నుంచి తొలగించడం దారుణం అని అన్నారు. ఇలా చేస్తున్న ఎవ్వరిని వదిలి పెట్టమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుస్సే నాగ ప్రసాద్,గన్నవరం నియోజకవర్గ టి ఎన్ టి యు సి అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాస్ నాయుడు, గ్రామ పార్టీ అధ్యక్షులు కలకోటి శ్రీనివాస్ రెడ్డి,మచిలీపట్నం పార్లిమెంట్ ఉపాధ్యక్షులు దండు సుబ్రహ్మణ్యం రాజు,మండల తెలుగు యువత అధ్యక్షులు గంపా శ్రీనివాస్ యాదవ్,బోకినాల తిరుపతిరావు, దాసరి కనకరావు, కిషోర్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో గడప గడపకు,150 రోజులు పూర్తి చేసిన మొట్టమొదటి ఎమ్మెల్యే వెల్లంపల్లి....




. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ. ఆంధ్రప్రదేశ్లో గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం 150 రోజులు పూర్తి చేసుకున్న ఏకైక జిల్లా ఎన్టీఆర్ జిల్లా 150 రోజులు గడపగడపకు తిరిగిన ఎమ్మెల్యేలు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు 150 రోజుల వేడుకలు..పశ్చిమ నియోజకవర్గం 46వ డివిజన్ కార్పొరేటర్ మరియు విజయవాడ నగర మేయర్ భాగ్యలక్ష్మి డివిజన్లో పశ్చిమ నియోజకవర్గం,శాసనసభ్యులు. మాజీ మంత్రి వెల్లంపల్లి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని జగన్ ప్రభుత్వం వచ్చి మూడున్నర సంవత్సరాలుగా జగనన్న పాలనలో ప్రజలకు అన్ని విధాల అనేక సంక్షేమ పథకాలు ఇవ్వడం జరుగుతుందని అటువంటి జగన్ పాలన మళ్లీ ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే అన్నారు.. గడవగడవకు మన ప్రభుత్వం కార్యక్రమం 150 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం 46వ డివిజన్ విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు గత 150 రోజులుగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో 22 డివిజన్లో ప్రతి సచివాలయంలో పరిధిలో తిరుగుతూ ఎమ్మెల్యే గారి దగ్గరికి వచ్చిన సమస్యలన్నీ కూడా పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నటువంటి ఎమ్మెల్యే ఎల్లంపల్లి శ్రీనివాస్ కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలర్ హాస్పిటల్ సెంటర్ ఫైర్ స్టేషన్ వద్ద రాయన నరేంద్ర సారథ్యంలో పెద్ద ఎత్తున గడపగడపకి 150 రోజులు వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో. కార్పొరేటర్లు. మహదేవ్ అప్పాజీ. ఎం రాజేష్. చైతన్య రెడ్డి. భూపతి కోటిరెడ్డి.. అర్షద్.. మైలవరపు రత్నకుమారి.. గోదావరి గంగా..రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు పల్లపోతు మురళి కృష్ణ (కొండపల్లి బుజ్జి)...చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు.కొనకళ్ల విద్యాధరరావు,...శీరం వెంకటరావు., మైనార్టీ నాయకుడు గౌస్ మహుద్దీన్. వెన్నం రజిని. కర్నాటి రాంబాబు . మరియు పశ్చిమలో డివిజన్ కార్పొరేటర్లు. ట్రస్ట్ బోర్డ్ చైర్మన్లు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు. పెద్ద ఎత్తున 150 రోజులు వేడుకల్లో పాల్గొన్నారు

## క్రీస్తు మార్గం అనుసరణీయం: చీరాల ఎమ్మెల్యే కరణం బల రామకృష్ణమూర్తి



చీరాల, డిసెంబర్ 23, ప్రజాపాలన : క్రీస్తు మార్గం అనుసరణీయమని, ఆయన బోధనలను ఆచరించటం ద్వారా, సమాజంలో ఉన్నత గుర్తింపును పొందవచ్చని, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. చీరాల పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో, అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన, ఆత్మీయ సెమీ క్రిస్మన్ వేడుకలకు, ముఖ్య అతిథిగా చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణమూర్తి చీరాల నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం. శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బోనిగల జైసన్ బాబు, ఆర్ డి ఓ సరోజినీ, తహసీల్దార్ ప్రభాకర్ రావు, మున్సిపల్ కమిషనర్ ఏసయ్య, ఏ.ఇ.లు, మున్సిపల్ కౌన్సిలర్లు, చీరాల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ కృషి ప్రశంసనీయం: చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి



చీరాల, డిసెంబర్ 23, ప్రజాపాలన : విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేకించి, ప్రభుత్వ పాఠశాలల ఆధునీకీకరణకు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయమని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. చీరాల మండలం ఈపూరుపాలెం పంచాయతీ పరిధిలోని, జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల నందు, మండల స్థాయిలో 8వ తరగతి విద్యార్థులకు, 1073 ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో, చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి పాల్గొని, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా, ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది, స్వర్ణ శకానికి నాంది పలికిన ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి దేనని అభినందించారు. క్రమశిక్షణ పట్టుదల తో విద్య ఉన్నత స్థాయికి విద్యార్థినులు చేరుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బిట్రా శ్రీనివాసరావు, మునిసిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బోనిగల జైసన్ బాబు, ఏపీ అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, చీరాల ఆర్ బి కె చైర్మన్ కావూరి రమణా రెడ్డి, వేటపాలెం ఆర్ బి కె చైర్మన్ పల్లప్రోలు శ్రీనివాస రావు, నాదెండ్ల కోటేశ్వర రావు, పృథ్వీ ధనుంజయ, ఆసాది అంకాళ రెడ్డి, మాచర్ల ఆంజ నేయులు, అండగుండ నారా యణ, ముట్టే శేషు, దేవరపల్లి నరేష్, షేక్ మస్తాన్, బాపిరాజు, బుర్ల శివ, నల్లబోతుల ధర్మ, పులి హరి కృష్ణ, బొమ్మిడి నాగరాజు, బక్కా శివప్రసాద్ రెడ్డి, స్కూల్ హెచ్ ఎం.ఎం.వెం కటేశ్వర్లు, పంచాయతీ ఈ ఓ గౌస్ మొహిద్దీన్ భాషా, ఏపీఎం.సుబ్బారావు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆమంచి ఆధ్వర్యంలో ఘనంగా ఐక్య క్రిస్మస్ వేడుకలు



చీరాల, డిసెంబర్ 23, ప్రజాపాలన : పేరాల ఏ ఆర్ ఎం.హైస్కూల్ నందు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా, మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో, 17వ ఐక్య క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.చీరాల నియోజకవర్గ పరిధిలోని మూడు వేల మంది పైచిలుకు క్రైస్తవ వృద్ధ, వితంతు మహిళలకు, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ సతీమణి సుజాత మరియు వారి కుమారులు ఆమంచి వెంకటేశ్వర్లు, ఆమంచి సేతు ల చేతుల మీదుగా, చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కేక్ కట్ చేసి, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి, మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,క్రైస్తవ మహిళమా తల్లులు మరియు ఆమంచి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ చేయూతను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే కరణం. బలరామ్



చీరాల, డిసెంబర్ 23, ప్రజాపాలన : ప్రభుత్వ చేయూతను సద్వినియోగం చేసుకుని, ఆర్థి కంగా స్థిరపడాలని, ఎమ్మెల్యే కరణం రామకృష్ణ మూర్తి అన్నారు. చీరాల మండలంలో ఇండస్ట్రియల్ డిపార్ట్మెంట్ వైఎ స్సార్ కేపీ ఆధ్వర్యంలో, జగనన్న బడుగు వికాసం స్కీమ్ కింద, 45 శాతంతో మూడు ఆటోలు, ఒక్క కారును చీరాల శాసనసభ్యులు కరణం బలరాం కృష్ణ మూర్తి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ, పేద బడుగు బలహీన మైనారిటీ వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా, వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ శ్రీనివాసరావు,వైస్ చైర్మన్ బోనిగల జైసన్ బాబు, ఏపీ అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, ఆర్ బి కె చైర్మన్ కావూరి రమణారెడ్డి, నాదెండ్ల కోటేశ్వరరావు, మించాల సాంబశివరావు, బత్తుల అనిల్,ఇండస్ట్రియల్ డిపార్ట్మెంట్ ఎన్ .మధన్ మోహన్ శెట్టి, ఎంపీడీఓ నేతాజీ,ఏపీఎం సుబ్బారావు, మునిసిపల్ కమిషనర్ ఏసయ్య, మరియు సీసీలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాబోయేది జనసేన ప్రభుత్వమే రైతులకి అన్ని మంచి రోజులే: పెంటేల బాలాజీ



చిలకలూరిపేట, (ప్రజాపాలన ప్రతినిధి):జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన నాయకులు పెంటేల బాలాజీ నియోజకవర్గం పరిధిలోని పురుషోత్తమపట్నం, పోతవరం, మద్దిరాల, కమ్మవారిపాలెం, గోవిందపురం, కావూరు, లింగంగుంట్ల పలు గ్రామాల్లో పర్యటించి రైతులకు జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే పత్తి మిర్చి పంటలు వేసి తూఫాను మరియు తెగుళ్ల వలన పంటలు నష్టపోయిన రైతులను కలిసి వారితో మాట్లాడారు అలాగే ప్రభుత్వాన్ని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. రైతులతో ముఖాముఖీ చేపట్టిన పెంటేల బాలాజీ కౌలు రైతు భరోసా యాత్ర గురించి తెలియజేస్తూ రాబోయేది జనసేన ప్రభుత్వమే అని రైతులంతా పవన్ కళ్యాణ్ కి మద్దతుగా నిలవాలని కోరారు.ముందు ముందు ప్రజలకు మంచి రోజులే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు పెంటేల బాలాజితో పాటు గుంటూరు జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ సభ్యులు అచ్చుకోల బ్రహ్మస్వాములు, అచ్చుకోల అరుణ్, పగడాల వెంకటేశ్వర్లు, తిమ్మిశెట్టి కోటేశ్వరావు, మల్లా కోటి, మల్లా అమరేశ్వరి, బొందలపాటి సుబ్బారావు,బండికట్ల రాజగోపాల్, కోరిటాల కిషోర్,భానుప్రకాష్ , హేమంత్, మణి, గణేష్ మాష్టారు, మరియు నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడును వైసీపీ నాయకులు వల్లకాడు చేస్తున్నారు

### నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. డిసెంబర్ 23 (ప్రజా పాలన ప్రతినిధి):బిపల్నాడు ప్రాంతాన్ని వైసీపీ నాయకులు వల్లకాడు చేస్తున్నారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ధ్వజమెత్తారు.నరసరావుపేట పట్టణంలో స్థానిక 16,17 వార్డులలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు దగ్గరుండి టీడీపీ వారి పై దాడులు,హత్యలు చేస్తున్నారని మండిపడ్డారు.జగన్ ప్రోద్బలంతోనే మాచర్ల మారణహోమం జరిగిందని,నరసరావుపేట వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆయన అనుచరులు ఉసిగొల్పుతూ హత్యా రాజకీయాలు నడుపుతున్నారని విమర్శించారు.ఈ దుర్ఘాంతానికి పాల్పడిన ఎమ్మెల్యే వైసీపీ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి,అతని అనుచరుల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని,వైసీపీ ఉన్మాదులను రాష్ట్రం నుంచి ప్రజలు తరిమే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.వైసీపీ అధికారంలోకి వచ్చాక మైనార్టీలను ఊచకోత కోస్తున్నారన్నారు.జగన్ రెడ్డికి పుట్టిన రోజు బహుమతిగా మైనారిటీ సోదరుని శవాన్ని స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అందించారన్నారు.ఇకనైనా హత్యా రాజకీయాలు ఆపకపోతే వైసీపీకి మిగిలేది శంకరగిరి మాన్యాలనని విమర్శించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లాటిక తులసి,కదం నాగజ్యోతి,దుర్గ ప్రసాద్,కొత్తూరి హనుమంతరావు,వాసు, కరిముల్లా,ఖాసీం పీర్,గుగ్గుమ్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రేమ కరుణ చూపించిన గొప్ప వ్యక్తి ఏసుక్రీస్తు: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 23 (ప్రజా పాలన ప్రతినిధి) నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు.. గురువారం రాత్రి నరసరావుపేట మండలంలోని పెట్లూరి వారి పాలెం గ్రామంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు, పాస్టర్లకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...ప్రేమ కరుణను ప్రపంచానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి యేసు క్రీస్తు అన్నారు. ప్రపంచం అంతా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్టమస్ అని అన్నారు. దావీదు పట్టణములో నేడు ప్రభువైన యేసుక్రీస్తు జన్మించెను అని పరిశుద్ధ గ్రంథంలోని వాక్యాలను వివరించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఏపీ వ్యాప్తంగా చర్చిల అభివృద్ధికి సీఎం జగన్ రూ.175 కోట్ల నిధులను కేటాయించారని అన్నారు. ఈ నిధులను చర్చిల నిర్మాణం, మరమ్మతులు, ఇతర పనులకు ప్రభుత్వం వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రూ.కోటి మేర అందించనుందన్నారు. కొత్త చర్చిల నిర్మాణం, పాత చర్చిల పునర్నిర్మాణం, మరమ్మతులు, చర్చి నిర్వహించే సంస్థలు, స్మశాన వాటికల ఆధునీకరణకు ఈ నిధులు వెచ్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసరావు, సుశీల్ కుమార్ ,పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణితదినోత్సవ వేడుకలు



రొంపిచర్ల ప్రజాపాలన ప్రతినిధి: పల్నాడు జిల్లా, రొంపిచర్ల మండలం:స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో గణితదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో 20వ శతాబ్దపు గణిత మేధావి గా గుర్తించబడ్డ శ్రీనివాసరామానుజన్ జయంతి వేడుకలు జరిగాయి. శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు గణితం పై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మొహిద్దీన్ సాహెబ్ మాట్లాడుతూ శ్రీనివాసరామానుజన్ గణితంపై చేసిన ప్రయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.శ్రీనివాసరావు,పి.మేరీస్వాతి,బి.లక్ష్మీపూర్ణిమ, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుక







జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.కాకినాడ జిల్లా గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట లో క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుక ఘనంగా జరిగింది ఈ వేడుకకు క్రిస్మస్ సందేశం బ్రదర్ జాకప్ అందజేశారు. ఈ క్రిస్మస్ వేడుకకు ముఖ్యఅతిథిగా గండేపల్లి కో ఆప్షన్ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ సామ్యూల్ మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి కొరకు స్థానిక శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు కృషి ప్రయత్నాలు నెరవేరాలని మరియు మండల అధికారుల కొరకు ప్రార్థన చేయాలని అలాగే సువార్త ప్రకటించబడాలని ప్రార్థన చేయాలని ఆయన అన్నారు అనంతరం స్థానిక సంఘ కాపరి ఎస్ జీవరత్నం జై భీమ్ యూత్ సభ్యులు కేక్ కటింగ్ చేశారు అనంతరం క్యాండిల్ సర్వీస్ జరిగింది. స్థానిక సంఘ కాపరి ఎస్ జీవరత్నం గారి తనయుడు ఇస్సాకు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో సండే స్కూల్ పిల్లలు డాన్స్ ప్రోగ్రాములు జరిగాయి ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ గౌరవ అధ్యక్షులు సేవా తాతబాబు, జోడా రవీంద్రనాథ్, జై భీమ్ యూత్ అధ్యక్షులు శీలం లం రాజేష్, లండా శివాజీ పండు, లండా జాన్ రత్నం ( సత్తిబాబు), శీలం వీర్రాజు, జోడా చైతన్యకుమార్, కోరి పెల్లి అజయ్ , సొడగిరి అప్పారావు, లండా సురేష్, నాగులపాటి అరుణ్, తదితరులు పాల్గొన్నారు జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక సంఘ కాపరి ఎస్ జీవరత్నం కి, గండేపల్లి మండల కో ఆప్షన్ ఎంపీటీసీ సభ్యులు సిహెచ్ సామ్యూల్ సుదర్శన్ కి క్రిస్మస్ సందేశం అందజేసిన జాకబ్ కి ఘనంగా సన్మానం చేశారు

## సామాజిక తనిఖీ ప్రధాన లక్ష్యం,, అవినీతి నిర్మూలన మరియు జవాబుదారీతనం పెంచడమే: రఘురామ్ ఒమ్మి







జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.: ఉపాధి హామీ పథకంలో సామాజిక తనిఖీ ప్రధాన లక్ష్యం ఈ పథకం అమలులో పారదర్శకతను సాధించడం,అవినీతిని తగ్గించడం, ప్రజలకు, ప్రభుత్వం జవాబుదారీతనంగా వ్యవహరించడమేనని వై ఎస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు జగ్గంపేట సచివాలయం 1 లో జగ్గంపేట గ్రామానికి సంబంధించిన 2020- 21, 2021 -22 కు సంబంధించిబ సోషల్ ఆడిట్ గ్రామసభ జరిగింది, ఈ సభలో రఘురామ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం భారత రాజ్యాంగం కల్పించిన పని హక్కును ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో, ప్రజలు పనులు లేక ఇబ్బంది పడకూడదనే ఆలోచనతో ఏర్పడిన పథకమని, ఈ పథకం ద్వారా కుటుంబం 100 రోజులు ఉపాధి పొందడంతో పాటు ప్రజావసరాలు తీరేలా పనులు గ్రామ సభ దృష్టికి తీసుకువచ్చి ఆ పనులు చేసే తీర్మానాలు గ్రామసభలో చేసుకొని గ్రామ అభివృద్ధికి కూడా సహకరించాలన్నారు, ఉపాధి పని మీద వస్తున్న విమర్శలు పోవాలంటే సిబ్బంది పారదర్శకంగా, జవాబుదారీ తనంతో పనిచేయాలన్నారు. ఉపాధి పొందిన వారు కూడా పథకం ముందుకు నడిచేలా పని గంటలలో నిర్దేశించిన పనిని పూర్తి చేయాలని అన్నారు, ఉప సర్పంచ్ బండారు రాజా మాట్లాడుతూ తనిఖీ అధికారులు సూచించిన సూచనలు ఉపాధి పని సిబ్బంది పాటించాలని కోరారు, కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ గణేష్ బాబు, ఆకుల శ్రీధర్, బచ్చల సుధీర్, ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు డిసెంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి: గ్రా మంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 వ తరగ తి విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఈ -ట్యాబ్ లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థు లకు నాణ్యమైన విద్యను అందించేందుకు ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు , విద్యాభివృద్ధికి రూ .55 వేల కోట్లు ఖర్చు చేయడమే కాకుండా నాడు -నే డు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొ రేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నారని గు ర్తు చేశారు , విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే క్రమంలో భాగంగా 8 వ తరగతికి చదువుతున్న వి ద్యార్థులకు ట్యాబ్ లు ప్రభుత్వం అందిస్తుందని , పా ఠశాల స్థాయి నుంచి కమ్యూనికేషన్స్ స్కిల్స్ అందించే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని చెప్పారు ఈ కార్యక్రమంలో గ్రా మ సర్పంచ్ కస్తాల పున్నమ్మ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెలగపూడి వెంకటేశ్వరరావు , మండల కన్వీన ర్ కందుల నాగేశ్వరరావు, నాయకులు యార్లగడ్డ స త్యనారాయణ ప్రసాద్, పాఠశాల విద్యా కమిటీ చైర్మ న్ ,ఎంఈఓ బాలాజీ నాయక్, తదితరులు పాల్గొన్నా రు

## విద్యతోపాటు యువత క్రీడల్లోనూ రాణించాలి:మాజీ ఎమ్మెల్యే రాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట డిసెంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి:క్రిస్మ స్ పండుగను పురస్కరించుకొని మండలం షేర్ మ హమ్మద్ పేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యం లో గ్రామస్థాయి కార్క్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఏ ర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోతెదేపా జాతీయ కో శాధికారి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి తాతయ్య రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ ను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ వి ద్యతోపాటు యువత క్రీడల్లోనూ రాణించాలని అన్నా రు.యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుం డా క్రీడల వైపు ఆసక్తి చూపాలని కోరారుఈ కార్యక్ర మంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మరి యు క్రీడాకారులు పాల్గొన్నారు

## ప్రజల దీవెనలే వైయస్ జగన్ మోహన్ రెడ్డి బలం



నందిగామ డిసెంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి: మం డలంలోని కమ్మవారిపాలెం గ్రామంలో శుక్రవారం ఉద యం గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల క్యాలెండర్ ను అందజేస్తూ -ప్రభుత్వ పనితీరును వి వరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్ర తి గడపలోను సంక్షేమం ఆనందం వెల్లివిరస్తోందని , ప్రజల ఆశీస్సులే ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న బలం అని చెప్పారు , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు , సంక్షేమ పథకాల పట్ల ప్రతి గడపలో 100% సంతృప్తి వ్య క్తం చేస్తున్నారన్నారు ,ప్రతి ఇంట మహిళలు గడిచిన మూడేళ్లలో మా ఇంటికి రూ.లక్షల్లో లబ్ధి చేకూరిందని చెబుతున్నారన్నారు , అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా పథకాలు అందిస్తున్నామని , దాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు పనికిమాలిన మాటలతో బురద చల్లుతున్నాయని మండిపడ్డారు , ప్రజలందరికీ అన్ని విధాలుగా మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మనసారా దీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంటమాల నిర్మల, రాజేంద్ర, మాజీ స ర్పంచ్ వేల్పుల కిషోర్, చంద్ర కోటేశ్వరరావు ,జంపాని సుబ్బారావు, సచివాలయ సిబ్బంది -వాలంటీర్లు ,వై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అచ్చి శివకోటి జన్మదిన సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 23 (ప్రజా పాలన ప్రతినిధి) ఏపీ బీసీ వెల్ఫేర్ జేఏసీ ఆధ్వర్యంలో సెంట్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ అనాధ శర్యాలయం లో 30 మందికి చీరలు 5 పంచలు పల్నాడు జిల్లా అధ్యక్షులు దేవర్ల.వెంకటేశ్వరరావు రిటైర్డ్ ఎండిఓ మనవరాళ్ళు జన్మదిన సందర్భంగా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. వైయస్ఆర్సీపీ బీసీ సెల్ అధ్యక్షులు అచ్చి.శివకోటి జన్మదిన వేడుకలు సెంట్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ లో కేక్ కట్ చేసి అందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు భోజనాల కార్యక్రమాలు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏపీ బీసీ వెల్ఫేర్ జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బత్తుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని (Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484
Activate Windows

# ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 24, డిసెంబరు 2022


## పారదర్శకత లేని కొలీజియం వ్యవస్థ

మనదేశంలో ఉన్నత న్యాయస్థానాల్లోని న్యాయమూర్తుల నియామకాలపై ఇటీవలి కాలంలో విస్తృత చర్చ జరుగుతున్నది. కొలీజియం వ్యవస్థపై కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు పదేపదే చేస్తున్న విమర్శలు, ఇస్తున్న వివరణలు ప్రజల్లో అనేక సందేహాలను కలిగిస్తున్నాయి. నిజానికి ప్రపంచంలోని ఏ న్యాయవ్యవస్థలోనూ న్యాయమూర్తులే తమ సహచర న్యాయమూర్తులను నియమించుకునే కొలీజియం లాంటి విధానం లేదు. ఈ పద్ధతి ప్రకారం- భారత ప్రధాన న్యాయమూర్తి, మరో నలుగురు సీనియర్ న్యాయమూర్తులతో కలిసి సుప్రీంకోర్టు కొలీజియం ఏర్పాటవుతుంది. వివిధ రాష్ట్రాల్లో ప్రధాన న్యాయమూర్తితో పాటు మరో ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులతో హైకోర్టు కొలీజియం ఏర్పాటవుతుంది. ఈ కొలీజియం చేసిన నియామక నిర్ణయాల సిఫార్సుల మేరకు, రాష్ట్ర ప్రభుత్వాల నివేదికల అధారంగా కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేస్తుంది. కొలీజియం ప్రతిపాదనలు లేకుండా జడ్జీలను నియమించే అధికారం ప్రభుత్వాలకు లేదు. అందుచేత కోర్టుల స్వతంత్రతను దెబ్బదీసే చర్యలకు వీలైనప్పుడల్లా పాలకపక్షాలు ప్రయత్నించడం మనం చూస్తున్నాం. ఆ ప్రయత్నాలను వ్యతిరేకిస్తున్నాం కూడా. అయితే ఇటీవల అభివృద్ధి అయిన సాంకేతిక సమాచార వ్యవస్థ వలన, న్యాయమూర్తుల బహిరంగ ప్రకటనల మూలంగా వస్తున్న వార్తలతో, ప్రజలు ఉన్నత న్యాయస్థాన నియామకాల పారదర్శకతను ప్రశ్నిస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం 1973 వరకు ప్రభుత్వాల ఇష్టాల మేరకు కొన్ని సంప్రదాయాలను పాటిస్తూ సీనియర్ న్యాయమూర్తిని ప్రధాన న్యాయమూర్తిగా నియమించేవారు. సుప్రీంకోర్టు, హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తుల సలహా ప్రకారం ఇతర న్యాయమూర్తులను ప్రభుత్వాలు రాష్ట్రపతి ద్వారా నియమించేవారు. కానీ 1982, 1993, 1998 సంవత్సరాల్లో వచ్చిన వివిధ తీర్పుల ద్వారా న్యాయవ్యవస్థపైన ప్రభుత్వాధిపత్యం లేకుండా కొలీజియం వ్యవస్థతో న్యాయమూర్తుల నియామకాలు, బదిలీలు చేయాలని 1998లో మార్గదర్శకాలు రూపొందించారు. అప్పటి నుంచి కొలీజియం వ్యవస్థే నియామకాలు చేస్తోంది. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ కొలీజియం సంప్రదాయం భారత న్యాయ వ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని తగ్గిస్తూ వస్తున్నది. క్రమంగా న్యాయస్థానాల్లో అసమానతలకు తావిస్తున్నది. ఉదాహరణకు, 2012-2022 సంవత్సరాల మధ్య కాలంలో పన్నెండు మంది సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు అయ్యారు. వీరిలో ఐదుగురు జడ్జీల కుటుంబాల వారే. వీరు కాకుండా ఒకరు అస్సాం గవర్నర్, మరొకరు అస్సాం ముఖ్యమంత్రి, ఇంకొకరు కేంద్రమంత్రిగా పనిచేసిన వారి కుటుంబీకులే. మిగిలిన నలుగురిలో ఒకరిద్దరికి రాజకీయంగా ముఖ్యమంత్రుల అండదండలున్నాయన్న విషయంపై చర్చ జరుగుతున్నది. కేవలం ఈ ఒక్క పదేండ్ల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తుల నియామకాలను పరిగణనలోకి తీసుకుని చూస్తేనే ఇంత వారసత్వం, పక్షపాతం కనిపిస్తుందంటే మొత్తం యాభై ఏండ్లలో ఏమి జరిగిందో అర్థం చేసుకోవచ్చు. అందుకే ఈ ఇలాంటి అసమంజస న్యాయ నియామాక ప్రక్రియను ఇంకా కొనసాగించలేము. ఇదే కాకుండా మొత్తం ఉన్నత న్యాయస్థానాల్లోని న్యాయమూర్తుల్లో ఒక సామాజిక వర్గమే మెజార్టీగా ఉన్నది. న్యాయవ్యవస్థలో యాభై శాతం ఒకే ఒక్క కులానికి రిజర్వ్ చేసినట్టు, మిగతా నలభై శాతం అగ్రవర్ణాలకు రాసిచ్చినట్టు నియామకాలు జరగడం చరిత్ర చెబుతున్న సత్యం. ఇప్పటి వరకు యాభై మంది భారత ప్రధాన న్యాయమూర్తులయ్యారు. వీరిలో కనీసం 16 మంది ఒకే సామాజిక వర్గానికి చెందినవారు. వీరికి మిగిలిన విశ్రాంతి వర్గాలను కలిపితే న్యాయస్థానాల్లో అగ్రవర్ణాల వారే తొంభై శాతమని తెలియవస్తుంది. సుప్రీం, హైకోర్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళల భాగస్వామ్యం అత్యల్పం. ఈ సామాజిక వర్గాలకు చెందిన న్యాయమూర్తుల సంఖ్యకు సంబంధించి అధికారికంగా ఎలాంటి రికార్డులు లభ్యం కావడం లేదు. దీన్నిబట్టే అత్యున్నత న్యాయస్థానంలోనే రాజ్యాంగం చెప్తున్న రిజర్వేషన్ అనే మాటకు తావులేదనేది స్పష్టమైతుంది. అంతేకాకుండా మహిళా న్యాయమూర్తుల నియమాకాల్లో కూడా తీవ్ర వివక్ష కొనసాగుతున్నది. ఇది ఆధిపత్య కులాల అంటరానితనానికి, పితృస్వామ్యాధిపత్యానికి నిదర్శనంగా రేపటి తరాలు తిట్టిపోసే అవకాశం ఉంది. స్వతంత్ర భారతంలో ఐఏఎస్ అధికారుల నియమాకాలకు భారతీయులందరు గౌరవించగలిగే, ఆమోదించగలిగే ఒక బహిరంగ సైంటిఫిక్ విధానం ఉంది. ఉన్నంతలో అత్యున్నత ప్రమాణాలు కలిగిన పరీక్ష, ఇంటర్వ్యూ విధానాలతో సామర్థ్యం ఉన్నవారి మార్కులు, ర్యాంకులు దేశానికి వెల్లడించి నియమిస్తారు. అందువల్లనే గత ప్రభుత్వ లెక్కల ప్రకారం దేశం మొత్తంలో 4926 మంది ఐఏఎస్ ఆఫీసర్స్ ఉండగా అందులో 241 మంది గిరిజనులకు, 468 మంది ఎస్సీలకు సివిల్ సర్వీస్ అధికారులుగా ఉండగలిగే అవకాశం దక్కింది. అలాంటి విధానం ఒకటి లేకపోతే 709 మంది దళిత, గిరిజనులు సివిల్ సర్వెంట్లుగా నియమితులయ్యేవారా! ఇలాంటి లెక్కలు న్యాయవ్యవస్థలో ఎందుకు విడుదల చేయరు. అత్యున్నత న్యాయమూర్తుల నియామకాల విధానంలో శక్తి సామర్థ్యాలకు, అనుభవ నాణ్యతకి, సమన్యాయ పరిణతికి గీటురాయి ఏమిటి? కొలీజియం నిర్ణయాలకు ప్రాతిపదికలేమిటి? ఈ నేపథ్యంలో జాతీయ న్యాయ నియామకాల కమిషన్ (ఎన్జెఎసి) ద్వారా మాత్రమే న్యాయమూర్తుల నియామకాలు చేపట్టాలని 2014 ఆగస్టులో 99వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంటులో చట్టం చేశారు. ఆ తర్వాత చట్ట సవరణను సవాలు చేస్తూ 2015లో 'సుప్రీంకోర్ట్ అడ్వకేట్స్ ఆన్ రికార్డ్' అసోసియేషన్తో పాటు మరికొంత మంది పిటీషనర్లు సుప్రీంకోర్టులో కేసు వేశారు. ఆ కేసును విచారించిన ఐదుగురు సభ్యుల ధర్మాసనం 4:1 మెజార్టీతో 99వ సవరణను రద్దుచేస్తూ వెయ్యి పేజీల తీర్పునిచ్చింది. రాజ్యాంగ పాలనలో పారదర్శకత ఎంతో ముఖ్యం. కానీ కొలీజియం వ్యవస్థ పారదర్శకంగా లేదు. అందుకే ఎన్జెఎసి అవసరమేనన్న భిన్నాభిప్రాయాన్ని ఈ తీర్పులో జస్టిస్ జాస్తి చలమేశ్వర్ వ్యక్తపరిచారు. ఈ అభిప్రాయాన్ని కేవలం ఆయన భావనగా కాకుండా సుప్రీంకోర్టు కొలీజియం పక్షపాత ప్రమాదం నుంచి దేశాన్ని రక్షించే హెచ్చరికగా అర్థం చేసుకోవాలి. అయితే ఈ ఎన్జెఎసిలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులు, న్యాయశాఖ మంత్రి, ఇద్దరు న్యాయ నిపుణులు ఎక్స్ అఫిషియో సభ్యులు ఉండేలా రూపొందించారు. నిజానికి కేంద్ర ప్రభుత్వం చెప్తున్న ఎన్జెఎసి నియామకాల ద్వారా సామాజిక న్యాయం, కుల, మత, ప్రాంత, భాషల ప్రాతినిధ్యంలో సమతుల్యతను పెద్దగా ఆశించలేము. ఇటీవల దేశంలో జడ్జీల నియామాకాలలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని సాక్షాత్తు భారత న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు నొక్కి చెప్పారు. దేశంలోని హైకోర్టుల్లో మంజూరైన 1108 జడ్జి పోస్టుల్లో 331 పోస్టులు, సుప్రీంకోర్టులో 34 పోస్టుల్లో 7 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఫలితంగా 5 కోట్లకు పైగా కేసులు పెండింగులో ఉన్నందున ప్రజాప్రయోజన వ్యాజ్యాలను స్వీకరించరాదని స్వయంగా న్యాయశాఖ మంత్రి మాట్లాడడం కోర్టులను నియంత్రించే ప్రయత్నమే తప్ప మరొకటి కాదు.

# మతోన్మాదంలో పాలక వర్గం



ఇటీవల జరిగిన గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ ఎన్నికల్లో ఫలితాలు లౌకికవాద, ప్రజాస్వామ్య, సామ్యవాద శక్తులకు ప్రోత్సాహకరంగా ఉన్నాయి. ముఖ్యంగా ఢిల్లీ నడిబొడ్డులో ఆప్ జెండా ఎగురవేయడం ఒక చారిత్రాత్మకమైన ఘటనే. ఎందుకంటే ఢిల్లీ దగ్గర దగ్గర హిమాచల్ ప్రదేశ్ శాసనసభ అంత నిడివి గలది. ఢిల్లీ నుండి ప్రధానమంత్రి పరిపాలన చేస్తున్నాడు. కానీ ఆయన ప్రభావం ఏమి లేదు. అయితే ఆప్ పార్టీ పారిశుద్ధ్యం, డ్రైనేజీ సిస్టం, విద్యుత్తు మరియు లౌకికవాద విధానాలు, యువతకు ప్రోత్సాహం వంటి చర్యల వల్ల అది విస్తరిస్తుంది. ముఖ్యంగా అమ్ ఆద్మీ పార్టీ పంజాబ్లో పాగా వేయడం, గోవాలో విస్తరించటం, గుజరాత్లోనూ దాని ప్రభావాన్ని చూపడం ఒక గుణాత్మకమైన మార్పుగానే మనం చెప్పొచ్చు. అయితే అమ్ ఆద్మీ పార్టీ సామాజిక సంస్కరణల పట్ల బలంగా ఆచరణాత్మకమైన విధానాలు లేకపోవడంతో ముస్లింలు, దళితులు కాంగ్రెస్ వైపే ఉన్నట్లు మనకు అర్థమవుతుంది. అయితే గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఓట్లతో అమ్ ఆద్మీ పార్టీ జాతీయ పార్టీ హోదా దక్కించుకుంది. ఏదైనా ఒక పార్టీకి జాతీయ హోదా రావాలంటే సాధారణ ఎన్నికల్లో కనీసం నాలుగు రాష్ట్రాల్లో పోలైన ఓట్లలో ఆరు శాతం చొప్పున ఓట్లు పొందాలి లేదా ఏవైనా నాలుగు రాష్ట్రాల నుంచి 11 లోక్సభ స్థానాలు సాధించాలి. అయితే ఇప్పుడు అమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ, పంజాబ్లో అధికారంలో ఉండగా గోవా అసెంబ్లీ ఎన్నికల్లో రెండు స్థానాలు మరియు 6% ఓట్లు దక్కించుకుంది. ఇప్పుడు గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఐదు స్థానాలు గెలిచి 12 శాతం ఓట్లు సాధించింది. దీంతో జాతీయ పార్టీగా అవతరించేందుకు అర్హత సాధించింది. అయితే ఒక జాతీయ పార్టీగా ఆవిర్భవించిన సందర్భంగా నైనా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రతిపాదించిన కుల నిర్మూలన సిద్ధాంతాన్ని స్వీకరించినట్లయితే దళితుల్లో ఆ పార్టీ మరింతగా చొచ్చుకుపోయే అవకాశం ఉంది. ప్రధానంగా గుజరాత్లో ఇంకా అస్పృశ్యత తాండవిస్తూనే ఉంది. మద్యం ఏరులై పారుతుంది. గుజరాత్ మత్తు మందులకు అడ్డాగా ఉంది. ముస్లింలను ఊచకోత కోసిన మరకలు ఇంకా చెరగలేదు. ఈ పెట్టుబడి దారి సామాజిక వ్యవస్థలకు అది కేంద్రంగా ఉంది అదానీ గ్రూప్, అంబానీ గ్రూపులు గుజరాత్ కేంద్రంగానే ఎదుగుతున్నాయి. మోతీలాల్ ఓస్వాల్ నివేదిక ప్రకారం దేశీయంగా అగ్రశ్రేణి 100 సంస్థలు 2017-22 మధ్యకాలంలో ఏకంగా 92.2 లక్షల కోట్లు సంపదను సృష్టించాయని పేర్కొంది. ఈ సంపదలో రిలయన్స్ ఇండస్ట్రీస్‌ను మించి రెండు అదాని గ్రూప్ కంపెనీలు 2022 అత్యంత ధనికుల జాబితాలో చేరాయి. అదానీ ప్రపంచంలోని అత్యంత ధనికుల జాబితాలో 155.7 బిలియన్ డాలర్ల నికర విలువలతో రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. ఆ ఆర్థిక కార్పోరేట్ దోపిడీ మోడీ, అదాని కాంబినేషన్లో జరిగిందే. మరో ప్రక్క అమ్ ఆద్మీ పార్టీ యువతకు ఉద్యోగాలు, మెరుగైన విద్య, వైద్యం, దీనికి తోడు ఉచిత విద్యుత్తు ప్రజలను ఆకర్షిస్తున్నాయి. మరి ముఖ్యంగా ఢిల్లీ పాఠశాల బోధనా పాఠాలలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్రను పెట్టడం చాలా ఆకట్టుకుంది, బి.జె.పి.కి ఇటువంటి పథకాలేమీ లేవు. అది మతోన్మాదాన్ని, కార్పోరేట్ విధానాల్ని ద్వంద్వంగా పెంచుతుంది. మరో ప్రక్క హిమాచల్ ప్రదేశ్లో ప్రియాంక గాంధీ ప్రచారం కలిసి వచ్చిందని చెప్పక తప్పదు. కాంగ్రెస్ పార్టీ అక్కడ లక్ష మందికి ఉద్యోగాలు ఇస్తామని మహిళలకు నెలకు 1500 చొప్పున పింఛన్ చెల్లిస్తామని వాగ్దానం చేసింది. అది ఆ పార్టీకి ఓట్ల శాతాన్ని పెంచింది. ప్రధానమంత్రి అగ్ని వీర్ పథకాన్ని హిమాచల్ ప్రదేశ్లో యువకులు నిరాకరించారు. బి.జె.పి. యొక్క మతోన్మాద విధానాలు, భారత రాజ్యాంగాన్ని దెబ్బతీసే కుతంత్రాలను మొత్తం భారతదేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీలు అర్థం చేసుకుంటున్నారని ఎన్నికల వల్ల మనకు అవగతం అవుతుంది. గుజరాత్ గెలుపులో అంత రాజకీయ నీతి లేదు. మోడీ, అమిత్ షాలు తమ పరువు కాపాడుకోవడానికి అనేక అవినీతి కార్యక్రమాలు నిర్వహించి గెలుపును సాధించారు. ముస్లింలకు ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడం అనేది భారత రాజ్యాంగానికి విరుద్ధమైన విషయం. ముస్లింలు కూడా భారతదేశంలోనే పుట్టి భారతదేశంలోనే పెరిగారు. వారు విదేశీయులు కాదు. ముస్లింల యొక్క సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్ని కులాల వారు వినియోగించుకుంటూనే ఉన్నారు. ముస్లింలకు వ్యతిరేకంగా, దళితులకు వ్యతిరేకంగా కూడా మేము హిందువుల ఓట్లను సమీకరించగలం అనే భావాన్ని బి.జె.పి. విస్తృతం చేయాలని ప్రయత్నం చేస్తుంది. ముస్లింలకు, క్రైస్తవులకు, బౌద్ధులకు వ్యతిరేకంగా ఆర్.ఎస్.ఎస్., విశ్వహిందూ పరిషత్ పెద్ద ఎత్తున వ్యతిరేక ప్రచారం చేస్తుంది. దానివల్ల హిందువులు మొత్తం సమాజం నుంచి వేరు పడుతున్నారని గుర్తించలేకపోతున్నారు. నిజంగా రాజకీయంగా హిందువులు ఇప్పుడు అభద్రతలో ఉన్నారు. ఎందుకంటే వారు రాజ్యాంగ వ్యవస్థలో జీవిస్తున్న వారికి భిన్నంగా రాజ్యాంగేతర శక్తులుగా జీవిస్తున్నారు. వీరిలో కల్తీ వ్యాపారస్తులు, నల్లధనం నిల్వదారులు, స్మగ్లర్లు, మాఫియాలు, దొంగ బాబాలు పెరుగుతున్నారు. హిందూ రాజకీయవాదం రాను రాను ఉద్రేక భావాలను రెచ్చగొట్టేదిగాను, ఇతరులను ద్వేషించేదిగాను, సామరస్యం లేనిది గాను, ఒకే హిందూ మతంలో అనేక మత శాఖల వైరుధ్యాల సంఘర్షణలతోనూ, కుల చిచ్చులను ముట్టించేదిగాను, స్త్రీలను నిరంతరం అణిచివేసేదిగాను, దళితులపై దాడులు చేసేదిగాను మారిపోతూ వస్తున్నది. దీనివల్ల హిందూమతానికి ఉండే పరపతి భారతదేశంలోనే కాక మొత్తం ప్రపంచంలో తగ్గిపోతుంది. హిందూమతంలో కొత్తగా చేరే వారు లేరు. హిందూమతం నుండి పారిపోయే వారి సంఖ్య ఎక్కువ అవుతుంది. ఇకపోతే మరోపక్క ముఖ్య రంగాలైన డబ్బు, కులం, మతం, ఆహారం, అలవాట్లు, అవసరాలను అడ్డుపెట్టుకొని దేశ యువతను, ప్రజల ఆలోచనలను పక్కదారి పట్టించే కుట్ర బ్రిటీష్ కాలం నుండి నేటి వరకు కొనసాగుతూనే ఉంది. దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ విధానాలపై రాజ్యాంగ స్వయంప్రతిపత్తి రంగాలైన ఆర్.బి.ఐ, సి.బి.ఐ, యు.జి.సి., ఐ.టి.ఇ.డి. మొదలైన దేశంలోని అతి ముఖ్యమైన ప్రతిష్టాత్మక సంస్థలు కూడా రాజకీయరంగును అద్దుకుని తమ విలువైన స్వతంత్రతను, విశ్వజనీనతను నేటికీ కోల్పోతూనే ఉన్నాయి. దేశంలో విపరీతంగా పేరుకుపోయిన నల్ల డబ్బులు వెలికి తీసి పేదలకు పంచుతామని అధికారంలోకి వచ్చిన నాయకులు అందుకు విరుద్ధంగా నోట్ల రద్దు, జి.ఎస్.టి. చర్యలతో ఆర్థిక వ్యవస్థ మూలాలను దెబ్బతీసి కార్పోరేట్ శక్తులకు వివిధ ప్రతిష్టాత్మక ప్రభుత్వ రంగ సంస్థలను నష్టాలు లేకున్నా అమ్మివేస్తూ అదానీ, అంబానీలను ప్రపంచ కుబేరులుగా మార్చిన రాజకీయ వ్యాపార ప్రక్రియ కొనసాగుతోంది. నిజానికి బి.జె.పి. గుజరాత్ గెలుపు రాజనీతితో లేదు. మోడీ, అమిత్‌షా తన పరువు కాపాడుకోవడానికి అనేక అవినీతి కార్యక్రమాలు నిర్వహించి గెలుపును సాధించారు. ముస్లీములకు ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడం అనేది అది భారత రాజ్యాంగానికి విరుద్ధమైన విషయం. ముస్లీములు కూడా భారతదేశంలోనే పుట్టి భారత దేశంలోనే పెరిగారు. వారు విదేశీయులు కాదు. ముస్లీమ్‌ల యొక్క సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్ని కులాల వారు వినియోగించుకుంటూనే వున్నారు. ముస్లీమ్‌లకు వ్యతిరేకంగా, దళితులకు వ్యతిరేకంగా కూడా మేము హిందువుల ఓట్లను సమీకరించగలం అనే భావాన్ని బి.జె.పి. విస్తృతం చేయాలని ప్రయత్నం చేస్తుంది. ముస్లీమ్‌లకు, క్రైస్తవులకు, బౌద్ధులకు వ్యతిరేకంగా ఆర్.యస్.యస్. విశ్వహిందూ పరిషత్ పెద్ద ఎత్తున వ్యతిరేక ప్రచారం చేస్తుంది. ఇకపోతే మరో ప్రక్క దేశంలో ఆర్థిక పరిస్థితి అదుపు తప్పుతోంది. దిన దినం ప్రజల కొనుగోలు శక్తి పడిపోతూంటే ధరలు మాత్రం పెరిగిపోతున్నాయి. ఆర్థిక మాంద్యం, ద్రవ్యోల్బణం కలగలసి ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఈ స్థితిలో ప్రజలను ఆదుకోవాల్సిందిపోయి ప్రజలపై భారాలను మోపుతుందీ ప్రభుత్వం. మోదీ ప్రభుత్వం గత ఎనిమిదేళ్లలో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ మీద ఇంధన పన్నుల రూపంలో రూ. 26,51,919 కోట్లు వసూలు చేసింది. అంటే ప్రతి కుటుంబం నుండి సగటున ఒక లక్ష రూపాయలు ఇంధన పన్నుగా వసూలు చేసింది. 2015 మార్చిలో టోకు ధరల సూచిక 7.89 శాతానికి, మార్చి 2022 నాటికి 14.55 శాతానికి పెరిగింది. అంటే సంవత్సర కాలంలో రెట్టింపు పెరిగింది. ఇక ద్రవ్యోల్బణం 8 ఏళ్ల గరిష్ట స్థాయి 7.79 శాతానికి ఎగబాకింది. గత ఎనిమిదేళ్ళలో జిడిపి వృద్ధిరేటు తిరోగమించడం మోడీ ప్రభుత్వ పని తీరుకు నిదర్శనం. పడిపోయిన గ్రామీణ కూలీల వేతనాలు, భారీగా పెరిగిన నిరుద్యోగం ఆర్థిక వ్యవస్థ తిరోగమనానికి నిదర్శనం. దేశ ఆర్థిక వ్యవస్థపై జిడిపి ప్రభుత్వం చెప్పుకుంటున్నవి. డాంబికాలే తప్ప వాస్తవాలు కాదని తాజాగా విడుదలైన రిజర్వ్ బ్యాంక్ నివేదిక స్పష్టం చేసింది. 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిడిపిని పరుగులు పెట్టించామని, పారిశ్రామిక అభివృద్ధి పెంచామని, గ్రామీణ ఆదాయాల్ని రెట్టింపు చేశామని, నిరుద్యోగాన్ని - పేదరికాన్ని తగ్గించామంటూ బిజెపి చేస్తున్నది ప్రచార ఆర్భాటమేనని 'కరెన్సీ అండ్ ఫైనాన్స్ 2021-22' పేరుతో విడుదల చేసిన నివేదిక రుజువు చేస్తున్నది. ఆర్థిక వ్యవస్థ మంద గమనాన్ని ఆర్‌బిఐ గణాంకాలతో వివరించింది. కోవిడ్‌కు ముందు నుంచే పతనం ప్రారంభమైందని నివేదిక పేర్కొంది. స్థూలంగా చూసినప్పుడు పెద్దనోట్ల రద్దు వస్తుసేవల పన్ను, కోవిడ్ విపత్తువలన ఇప్పటికీ చాలా కంపెనీలు ముఖ్యంగా చిన్న మధ్య తరహా పరిశ్రమలు కష్టాల్లో కొట్టు మిట్టాడుతూనే వున్నాయి. వాటి ఉత్పత్తి కార్యకలాపాలు మామూలు సామర్థ్య స్థాయికి చేరుకోవడానికి ఇంకా చాలా సమయం పట్టేలా వుంది. ఉత్పత్తి సామర్థ్యం పెరగకుండా ఉపాధి అవకాశాలు మెరుగుపడవు. ఉత్పత్తి పెరగాలంటే మార్కెట్‌లో సరుకులకు గిరాకీ పెరగాలి. మార్కెట్లో వినియోగ వస్తువులకు గిరాకీ పెరగాలంటే ప్రజల చేతిలో కొనుగోలు శక్తి పెరగాలి. ప్రజావ్యతిరేక, కార్పోరేటు అనుకూల ఆర్థిక విధానాల వల్ల అధిక ద్రవ్యోల్బణం ఉపాధి అవకాశాలు, నిజ వేతనాలు పడిపోవడం వంటి ఫలితాలు చూస్తున్నాం. మోడీ ప్రభుత్వ ఆర్థిక విధానాలు దేశ ఆర్థిక వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయి. ద్రవ్యోల్బణం రేటు నిత్యం పెరుగుతూనే వుంది. టోకు ద్రవ్యోల్బణం 18 శాతానికి చేరింది. నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల, రూపాయి విలువ దిగజారడం వంటి పరిణామాల ఫలితంగా సాధారణంగా ప్రజల, కార్మికుల కొనుగోలు శక్తి సన్నగిల్లి జీవన ప్రమాణాలు దిగజారుతున్నాయి. ఈ తీవ్ర సంక్షోభిత పరిస్థితులు కార్మిక వర్గ జీవన విధానాన్ని మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. జీవన ప్రమాణాలు మరింత దిగజారడానికి దోహదం చేస్తున్నాయి అని సామాజిక ఆర్థిక విశ్లేషకులు అంటున్నారు. నిజానికి రాజ్యాంగం 19వ అధికరణంలో భావ ప్రకటనా స్వేచ్ఛను (ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్) ను ఇచ్చింది. అందులో భావ ప్రకటనా స్వేచ్ఛ, ఆయుధములు లేకుండా శాంతియుతముగా సమావేశము జరుపుకొను స్వేచ్ఛ, అసోసియేషన్లు, లేక యూనియన్లు లేక సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొను హక్కు, భారతదేశమంతా స్వేచ్ఛగా సంచరించే హక్కు భారత భూభాగంలో ఏ ప్రాంతంలో అయినా నివసించే హక్కు ఈ స్వేచ్ఛలన్నింటి మీద బిజెపి దాడులు చేస్తుంది. రాజనీతిజ్ఞుడు, రాజ్యాంగ సూత్రాల అంశాలు లేని పార్టీలు ప్రజల నుంచి త్రోసివేయబడతారని తెలుసుకోవాలి. ఇది చారిత్రక సత్యం. ఒకే మతం భారతదేశాన్ని ఎప్పటికీ పాలించలేదు. రాజ్యాంగమే పాలనకు గీటురాయి. ఒక వ్యక్తి భారతదేశంలో ఎప్పుడూ మొత్తం సమాజాన్ని పాలించలేదు. వ్యక్తి వ్యవస్థగా మారాలి, సుపరిపాలకుడుగా మారాలంటే విశాల దృక్పథం, చారిత్రక అవగాహన, సౌహార్ద భావన కలిగి వుండాలి. ముఖ్యంగా నేను ఏ రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ఈ దేశాన్ని పాలిస్తున్నానో ఏ రాజ్యాంగం నాకు పదవి రావడానికి మూలమో ఆ రాజ్యాంగ అనుసరణ చాలా ముఖ్యమని పాలకులు తెలుసుకోవాలి. ప్రజలైతే ఆవైపే ఆలోచిస్తారు. అనేకసార్లు రాజ్యాంగేతర పాలనలను ప్రజలను మార్చి చూపించారు. చరిత్రను మార్చే శక్తి ప్రజలకే వుంది. ప్రజలు ప్రజాస్వామ్యంలో అందరికంటే శక్తివంతులనే విషయం తెలుసుకోవడం అనేది రాజనీతిజ్ఞత. ఆ దిశగా ఆలోచిద్దాం.


**డా॥ కత్తి పద్మారావు**
**సామాజిక తత్త్వవేత్త,**
**దళిత ఉద్యమ నేత**
**9849741695**

## స్నేహితుడు వర్ధంతి సందర్భంగా రగ్గులు పంపిణీ



గోకవరం ప్రజాపాలన డిసెంబర్ 23: గోకవరంరనికి చెందిన తమ స్నేహితుడు ఆదిరెడ్డి శివకుమార్ ప్రధమ వర్ధంతి సందర్భంగా తమ స్నేహితులు పేద ప్రజలకు రగ్గులు పంపిణీ చేశారు వీరు గోకవరం జిల్లా పరిషత్ హై స్కూల్లో 1994- 1998 వరకు చదువుకున్న స్నేహితుల సహకారంతో కొత్తపల్లి రోడ్ లో ఉన్న సత్య ప్రేమ సాయి అనుగ్రహ శక్తిపీఠం సాయిబాబా గుడి దగ్గర ఆదిరెడ్డి శివకుమార్ పేరున సుమారు 50 మంది పేద ప్రజలకు రగ్గులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆది రెడ్డి శివకుమార్ బంధువులు శివకుమార్ స్నేహితులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## అమ్మ ఐ కేర్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ఆశీస్సులతో గ్రామ సర్పంచ్ అడబాల రామాంజనేయులు ఆదేశాలు మేరకు జిల్లా ఎస్సీ ఎస్టీ అధ్యక్షులు సాదే నరేంద్ర ఆధ్వర్యంలో ఉప్పలపాడు ఎస్సీ కాలనీ రామాలయం వద్ద అమ్మ ఐ కేర్ వారి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. గ్రామంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసి శకం ధరకే కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరిగింది.ఈ యొక్క అమ్మ ఐ కేర్ కార్యక్రమానికి ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ అడబాల రామాంజనేయులు ముఖ్య అతిథిగా విచ్చేశారు. గ్రామంలో ఉన్న ప్రజలు మరియు నాయకులు ఉచిత కంట పరీక్షలు చేయించుకోవడం జరిగింది. మాజీ మార్కెటింగ్ చైర్మన్ అడబాల కుందరాజు, అడబాల సత్యనారాయణ మూర్తి, షాలోమ్ ప్రార్ధన మందిరం దైవజనులు ఎం రత్న కుమార్, బండారు వీర చక్రం, సాదే ఎగులయ్య, ధారా వెంకటరమణ, రాయుడు ఏసియా, షేక్ ప్రభు, తలారి రాజ్ కుమార్, కడితి అనిల్ కుమార్, అమ్మ ఐ కేర్ సిబ్బంది సురేష్ కుమార్, నారిం వీరబాబు,సత్యనారాయణ, మాధురి, సుబ్బలక్ష్మి,గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ తాగునీటి కుళాయిలు: ఎమ్మెల్యే మొండి తోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు డిసెంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి:మం డలంలోని విభరింతలపాడు గ్రామంలో రూ. 8 లక్షల అంచనా విలువతో "జల జీవన మిషన్" ద్వారా ఇం టింటికి కుళాయి పథకంలో భాగంగా చేపట్టనున్న వా టర్ లైన్ ఏర్పాటు పనులకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారం శంకుస్థా పన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇంటింటికి సురక్షితమైన మంచినీటిని అందిం చటమే జలజీవన్ మిషన్ లక్ష్యమని ,జలజీవన్ మి షన్ ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్లు అందిస్తామని తెలిపారు ,పనులను త్వ రితగతిన పూర్తి చేసి తాగునీటిని సరఫరా చేయాలని కాంట్రాక్టర్లకు- అధికారులకు ఎమ్మెల్యే సూచించారు పై పులైన్ల ఏర్పాటు పనులను స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు దగ్గరుండి పర్యవేక్షించాలని సూచిం చారుఈ కార్యక్రమంలో స్థానికప్రజాప్రతినిధులు,గ్రామ మండల పార్టీ కన్వీనర్ లు , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అమలాపురం ఏరియా ఆసుపత్రిలో సెమీ క్రిస్మస్ ఆరాధన



అమలాపురం డిసెంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి.:అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం అమలాపురం ఏరియా హాస్పిటల్ నందు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కే శంకర్రావు ఆధ్వర్యంలో గురువారం రాత్రి సెమీ క్రిస్మస్ ఆరాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దైవజనులు లేవికాంత్ హోజరయ్యి క్రీస్తు పుట్టిక అంశంపై సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా హాస్పిటల్లో రోగులకు రొట్టెలు పళ్ళు హాస్పిటల్ సిబ్బందిచే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు మరియు వివిధ వైద్య శాఖలకు సంబంధించిన అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్ద ఎత్తున గంజాయి విధ్వంసం



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.ఏలూరు రేంజ్ పరిధిలో క్రిమినల్ కేసులలో స్వాధీనం చేసుకున్న 66,542 కేజీల గంజాయి విధ్వంసం కార్యక్రమాన్ని చేపట్టిన ఏలూరు రేంజి డి.ఐ.జి. శ్రీ జి. పాలరాజు మరియు ఎస్పీలు ఆపరేషన్ పరివర్తన కార్యక్రమంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో గంజాయి సాగు, రవాణా పై నిర్మూలనకు ఏపీ పోలీస్ డిపార్ట్మెంట్ ఉక్కు పాదం మోపడానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే.ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులు మరియు మావోయిస్టులు ప్రభావ్యం గల ఏజెన్సీ ప్రాంతాలు కేంద్రంగా గంజాయి సాగు విస్తరణ ఉన్నప్పటికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి గంజాయి ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణా జరుగుతుండడంతో ఖచ్చితమైన సమాచారంతో గంజాయి అక్రమ రవాణా చేయువారిని పట్టుకొని వారి వద్దనుండి స్వాధీనం చేసు కొని అనేక కేసులు నమోదు చేసి, ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టులలో పెట్టడం అనేది జరుగుతూనే ఉంది.ఇలా అనేక కేసులలో స్వాధీనం చేసుకున్నటువంటి గంజాయి పోలీస్ స్టేషన్లో చాలా కాలంగా ఉండటం, చాలా ఎక్కువ స్థలంను ఆక్రమించడం అనేది అందరికీ తెలిసిందే.ఈ నేపథ్యంలో రాష్ట్ర డిజిపి శ్రీ కె వి రాజేంద్రనాథ్ రెడ్డి దిశా నిర్దేశాలతో ఏలూరు రేంజి డిఐజి జి. పాలరాజు నేతృత్వంలో రేంజ్ పరిధిలో ఉన్నటువంటి జిల్లా ఎస్పీలు అందరూ కూడా గంజాయిని విధ్వంసం చేయడానికి తగిన చర్యలు తీసుకునే విధంగా వారి జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సమాయతపరిచి, ప్రొసీజర్ ప్రకారం చేయవలసిన కార్యక్రమం అంతా చేసిన తర్వాత ఏలూరు రేంజి పరిధిలో డీఐజీ నేతృత్వంలో ఉన్నటువంటి 'డ్రగ్ డిస్పోజల్ కమిటీ' నిర్ణయంతో శుక్రవారం భారీ ఎత్తున గంజాయిని జగ్గంపేట నియోజకవర్గం, కిర్లంపూడి జగపతినగరం వద్ద ధ్వంసం చేయడం జరిగింది.ఏలూరు రేంజ్ పరిధిలో ఉన్నటువంటి ఆరు జిల్లాలు అనగా కాకినాడ, తూర్పుగోదావరి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమగోదావరి మరియు కృష్ణా జిల్లాలలోని ఆయా పోలీస్ స్టేషన్లలో మొత్తంగా 457 కేసులలో స్వాధీనం చేసుకున్నటువంటి 66,542 కేజీల గంజాయిని శుక్రవారం అనగా 23.12.2022 వ తేదీన కిర్లంపూడి మండలం పరిధి లో గల, జగపతినగరం గ్రామ శివారున మూడు ఎకరాల ఖాళీస్థలం వద్ద నివాస గ్రామాలకు దూరంగా ధ్వంసం చేయడం జరిగింది. +ఈ కార్యక్రమంలో ఏలూరు రేంజ్ డిఐజి జి. పాలరాజు తో పాటుగా కాకినాడ జిల్లా ఎస్పీ ఎం. రవీంద్రనాథ్ బాబు , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ సురేంద్ర కుమార్ రెడ్డి , పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ యు.రవిప్రకాశ్ మరియు ఏలూరు రేంజ్ పరిధిలో ఉన్నటువంటి జిల్లాలకు సంబంధించి సీనియర్ పోలీసు అధికారులు సిబ్బంది, రెవిన్యూ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, ఎస్ఇబి అధికారులు, తూనికలు కొలతల శాఖ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దైవజనులు అందరికీ మేలు చేకూరాలి కలెక్టర్ హిమాన్సు శుక్లా. ఎమ్మెల్యే కొండేటి




అమలాపురం డిసెంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి.:నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రజలందరికీ ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ దైవజనులు అందరికీ మేలు చేకూరాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆకాం క్షించారు. శుక్రవారం స్థానిక అంబే ద్కర్ భవన్ నందు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పరంగా ఫ్రీ క్రిస్టమస్ సందర్భంగా హై టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హై టీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చే సి మాట్లాడుతూ నేడు శుభ దినమ ని ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు విచ్చేసిన దైవజనులందరికి తెలిపారు. ఇది ఒక ప్రాంతానికి చెందిన పండుగ కాదని సర్వ మానవాళి ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద పండుగని పేర్కొన్నారు. ముందుగా క్రిస్మస్ కేక్ ని కట్ చేసి పంచారు ఈ క్రిస్మస్%శ్రీ% వేడుకలు సర్వ మానవాళికి సంపూ ర్ణమైన మేలు చేకూర్చాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే మానవాళి కోరుకున్న కోరికలు నెరవేర్చాలని అభిలాషించారు. పి గన్నవరం శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ నూతనంగా జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా ప్రభుత్వపరంగా నిర్వహి స్తున్న పండగ కార్యక్రమం అని తెలిపారు. క్రిస్మస్ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కొవ్వొత్తులు దైవజనుల చేత వెలిగించడం జరిగిందన్నారు. నూతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించడం సంతోషదాయక మన్నారు రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గానికి కోటి రూపాయలు చర్చిలు ఇతరత్రా అవసరాల నిమిత్తం కేటాయిం చిందన్నారు. అదేవిధంగా%శ్రీ% పాస్టర్లకు రూ.5,000ల గౌరవ వేతనంగా అందించడం జరుగుతుందన్నారు కరోనా ప్రమాద ఘటికలు మోగిస్తు న్న వేళ అందరూ క్షేమంగా ఉండా లని ప్రార్థనలు చేయాలని ఆయన సూచించారు. దయ,కరుణ ఆదరణ అందరిలో ఉంటేనే మానవాళి మనుగడ కూడా ముందుకు సాగుతుందని, మానవాళిని కాపాడేందుకు ప్రార్థనలు నిర్వహించాలని ఆయన కోరారు.తొలుతగా పాస్టర్లు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రార్థనలు నిర్వహించారు. సర్వ మానవాళి ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద పండుగ క్రిస్మస్ పండగ అన్నారు. దైవజనులు సేవక నాయ కత్వం వహించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఇమ్రాన్ జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఏ జైపాల్ క్రిస్టియన్ మత పెద్దలు, దైవజనులు తదితరులు పాల్గొన్నారు.

## 1వ వార్డులో ఉన్న సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందించిన టిడిపి విశాఖ పార్లమెంటరీ పిట్టా సురేష్



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 23: బొగ్గు రోడ్డు సచివాలయం పరిధి కొత్తపేట ప్రాంతంలో జివిఎంసి ఒకటి వార్డు పరిధి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో విచ్చేసిన ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఒకటో వార్డు ప్రజల తరపున వార్డులో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని తెలుగుదేశం విశాఖ పార్లమెంటరీ సెక్రెటరీ పిట్ట సురేష్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సత్వరమే సమస్యలను పరిష్కరించాలని కోరడమైనది.వాటిలో ముఖ్యమైనవి జూట్ మిల్లు మూతపడిన కారణంగా ఉపాధి కోల్పోయిన కుటుంబాలకు మరియు స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా చిన్న పరిశ్రమలైన స్థాపించాలని, తాగునీటి శుద్ధి కోసం ఫిల్టైజేషన్ ప్లాంటు నిర్మించాలని, జూనియర్ కాలేజ్ నిర్మాణం, ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణం, చిట్టివలస చెరువు అభివృద్ధి చేయాలని, శుభకార్యాలు జరుపుకొనుటకు కళ్యాణ మండపాలు కట్టాలని, ప్రతిభావంతులైన క్రీడాకారులకు స్పోర్ట్స్ క్లబ్ నిర్మించాలని పేద బడుగు వర్గాలకు అన్ని వసతులతో ఆసుపత్రి నిర్మించాలని స్మశాన వాటికలో అభివృద్ధి చేయాలని కోరడమైనది.

## ప్రభుత్వ ఆసుపత్రులలో సహజ ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతే టి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మరియు ప్రభుత్వ ఆసుపత్రులలో సహజ ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ శ్రీ శివశంకర్ లోతేటి ఆదేశించారు. శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హై రిస్క్ ఉన్న గర్భస్థ మహిళలను గుర్తించి వారికి అవసరమైన చికిత్సలు అందించాలన్నారు. అంతేకాకుండా రక్తహీనత అధికంగా ఉన్న వారిని గుర్తించి ప్రసవ సమయానికి కంటే ముందుగానే ఆసుపత్రిలో చేర్పించి వైద్య సేవలు అందించాలన్నారు. మాత శిశు సంరక్షణ (మదర్ అండ్ చైల్డ్ (ప్రొటెక్షన్) కార్డులు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భస్థ మహిళలకు అందించవలసిన పౌష్టికాహారాన్ని, నాణ్యతతో కూడిన భోజనాన్ని సకాలంలో అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఐసిడిఎస్ అధికారులు మరియు ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమస్యలు పరిష్కరించాలి: అఖిల పక్షం నాయకులు



పల్నాడు జిల్లా .నరసరావుపేట .డిసెంబర్ 23 (ప్రజా పాలన ప్రతినిధి.): ఏ.పి.యస్.ఆర్టీసీ.స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ కమిటీ పిలుపు మేరకు రాష్ట్రంలో వున్నా అన్ని డిపోలల వద్ద ధర్నా లో భాగంగా నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్ వద్ద శుక్రవారం పల్నాడు జిల్లా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కమిటీ సభ్యులు మరియు అఖిల పక్షం నాయకులు అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ వద్దవున్నా సీఐటీయూ కార్యాలయం నుండి ఆర్టీసీ డిపో వరకు పాదయాత్ర గా వెళ్లి నిరసన ధర్నా చేసి ఆర్టీసీ డి.పి.టి.వో.అధికారి వి.శ్రీనివాసరావు కు వినతి పత్రం అందజేశారు.ఆర్టీసీ అధికారి సానుకూలంగా స్పందించి, పై అధికారులకు తెలియజేస్తాంన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.పి.యస్.ఆర్టీసీ.స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ పల్నాడు జిల్లా నరసరావుపేట డిపో కమిటీ అధ్యక్షులు కె. రామారావు, సెక్రటరీ ఎన్. కోటేశ్వరావు,సీఐటీయూ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు గుంటూరు విజయకుమార్,సీఐటీయూ పల్నాడు జిల్లా కోశాధికారి డి.శివకుమారి,సమైక్య ఆంధ్రప్రదేశ్ ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యస్ కె. జిలానిమాలిక్, యల్.ఐ.సి. యూనియన్ రాష్ట్ర నాయకులు మరియు సీఐటీయూ నరసరావుపేట మండలం కార్యదర్శి ఈవూరి మస్తాన్ రెడ్డి,కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు,వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల లక్ష్మీశ్వర రెడ్డి,సీఐటీయూ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి జి.మల్లేశ్వరి,భవన నిర్మాణ కార్మిక సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు సీఐటీయూ నరసరావుపేట మండలం అధ్యక్షులు షేక్ శిలార్ మా సూద్,అవాజ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ హుస్సేన్,సీఐటీయూ నరసరావుపేట మండలం నాయకులు షేక్ మస్తాన్ వలి, ఆర్టీసీ రిటైడ్ యూనియన్ నాయకులు బోస్,యస్.డబ్ల్యూ.ఎఫ్.నాయకులు జి.సుబ్బారావు,జి.గోవింద్,పి.రవీంద్ర, జానీ బాషా,షేక్ సైదా,యం.ఆదినారాయణ,యం.వి. రెడ్డి,షేక్ సలీమ్, వివిధ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నరు.ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ.ఓ టీ.డ్యూటీలకు నాలుగు నెలలుగా చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని, విద్యుత్ బస్సులకు కేంద్రం ఇచ్చిన సబ్సిడీని నేరుగా ఆర్టీసీ లకే ఇవ్వాలని,2017 వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని,అద్దె బస్సులు ఆపాలని, కొత్త బస్సులు కొనాలని,ఎస్ ఆర్ బి ఎస్,ఎస్.బీ.టీ. అమౌంట్లను చెల్లించాలని, మూడు సంవత్సరాల లీవ్ ఎన్కాష్ మెంట్ ఇవ్వాలని,ఈ.హెచ్ ఎస్.రద్దుచేసి ఆర్టీసీ వైద్యం చేయాలని,గతుకుల రోడ్ల వలన మార్గమధ్యలో బస్సులు ఆగిపోతే సూపర్వైజర్ మరియు గ్యారేజ్ సిబ్బందిని బాధ్యులను చేసే విధానం మానుకోవాలని, ఆర్టీసీ సమస్యలు వెంటనే పరిష్కారించాలని,2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ పేర్కొన్నారు.




# యేసుక్రీస్తు పుట్టుక సర్వమానవాళికి పండుగ: డా.సింగరాజు సాయికృష్ణ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 23 (ప్రజా పాలన ప్రతినిధి)యేసుక్రీస్తు పుట్టుక సర్వమానవాళికి పండుగ అని అనన్య హాస్పటల్స్ అధినేత డాక్టర్ సింగరాజు సాయికృష్ణ అన్నారు.గురువారం సాయంత్రం దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకకు అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు పుట్టుక సర్వమానవాళికి పండుగ అని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే క్రిస్మస్ పండుగను దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సంధర్భంగా యేసుక్రీస్తు పుట్టుక సందేశాన్ని పాస్టర్ జి.సైలస్ కుమార్ మరియు రెవ.క్రాంతి కుమార్ వివరించారు.అనంతరం మరో అతిథి డాక్టర్ స్వాతి మాట్లాడుతూ మన పాపములనుండి మనల్ని రక్షించేందుకు యేసుక్రీస్తు ఈలోకాన జన్మించారని తెలిపారు.అనంతరం సంరక్ష సొసైటీ సెక్రెటరీ డాక్టర్ బి.ఆర్.సుశీల్ కుమార్ మాట్లాడుతూ పశువుల పాకలో జన్మించిన యేసుక్రీస్తు సర్వమానవాళిని వారు చేసిన పాపములనుండి రక్షించడమే కాకుండా మానవులందరూ సాటి వారిపట్ల ప్రేమ,దయ కలిగి ఉండాలని అన్నారు.అనంతరం ఎపి పిటిడి ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండాల రవి కుమార్ మాట్లాడుతూ సమాజంలో సాంఘిక దురాచారాలను రూపుమాపేందుకు యేసుక్రీస్తు చేసిన కృషి మరువలేనిదని అన్నారు.అనంతరం నవభారత దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్నాటి కృష్ణమూర్తి మాట్లాడుతూ యేసుక్రీస్తు పుట్టుకను లోకమంతా పండుగలా జరుపుకుంటున్నందున దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలో వివిధ కులమతాలకు చెందిన ప్రముఖులను ఆహ్వానించి సెమీ క్రిస్మస్ నిర్వహించడం అభినందనీయమన్నారు.అనంతరం యేసుక్రీస్తు పుట్టుక ప్రపంచానికి వెలుగునిచ్చిందని తెలుపుతూ కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించిన అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.ఒకరికి ఒకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.యేసు క్రీస్తు పుట్టుక గురించి పాటలను పలువురు ఆలపించారు.ఈ కార్యక్రమంలో డీబీహెచ్ పీయస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పుల్లగూర సురేష్, సైమతా సైనిక్ దళ్ నాయకులు వంజా ముత్తయ్య, రవి,వీరవల్లి వంశీ,బెల్లంకొండ అనిల్,సెయింట్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వంకాయలపాటి రవి,నార్ల మారుతి బాబు,బిజెపి నాయకులు అమ్మాజిలాని తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీ



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి:విజిలెన్స్ కార్యాలయ (ఇంచార్జ్) అడిషనల్ ఎస్.పి అయిన శ్రీ కరణం కుమార్ ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు తూర్పు గోదావరి జిల్లాలోని కడియం మండలంలోని కడియం గ్రామంలో దేవి సెంటర్ నందు గల గిరిజల కృష్ణ ప్రసాద్ పంచాయతీ కాంప్లెక్స్ షాపు నెం 11 నందు నిర్వహించబడుచున్న శ్రీ నిధి ఫ్యామిలి రెస్టారెంట్ నందు వాణిజ్య(కమర్షియల్) సిలిండర్లు బదులుగా 5 (ఐదు) డోమెస్టిక్(గృహ) సిలిండర్లు వినియోగిస్తున్నట్లు గుర్తించిన సివిల్ సప్లయ్స్ అధికారులు 6-ఏ క్రింద సదరు రెస్టారెంట్ యజమాని అయిన శ్రీ తమ్మన వీర వెంకటరావు పై కేసు నమోదు చేసి 5 (ఐదు) డోమెస్టిక్(గృహ) సిలిండర్లు స్వాధీనం చేసుకొనియున్నారు. ఈ సందర్భముగా ఎస్.పి. పి.వి.రవి కుమార్, ఐ.పి.ఎస్., మాట్లాడుతూ వంట గ్యాస్ సిలిండర్ల వినియోగములో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించియున్నారు.ఈ తనిఖిలలో కార్యాలయ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, జియాలజిస్ట్ లక్ష్మినారాయణ, కానిస్టేబుల్స లోవకుమార్, కిషోర్ మరియు రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు.

## నదీ జలాల పరిరక్షణ అందరి బాధ్యత

**దీక్షా శిబిరాన్ని సందర్శించిన సిబిఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ**



రాజమహేంద్రవరం, ప్రజా పాలన ప్రతినిధి:గోదావరి నదీ జలాల పరిరక్షణ అందరి బాధ్యత అని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ సూచించారు.గత 39 రోజులుగా టి.కె.విశ్వేశ్వర రెడ్డి చేస్తున్న రిలే దీక్షా శిబిరాన్ని శుక్రవారం ఆయన స్వచ్ఛందంగా పుష్కరాల రేవు వద్ద కు వచ్చి శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరిని కాలుష్యభరితం చేయడం చట్టరీత్యా నేరమని వ్యాఖ్యానించారు.ఈ సమస్యపై కమిషనర్, కలెక్టర్ తో మాట్లాడి, పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. పేపరు మిల్లు రసాయన వ్యర్థ జలాలను గోదావరిలో కలపవద్దంటూ,టీ.కే.విశ్వేశ్వరరెడ్డి చేస్తున్న దీక్షలు 39 వ రోజుకు చేరిందన్న విషయం తెలుసుకున్న జేడీ లక్ష్మి నారాయణ ఆశ్చర్యం వ్యక్తం చేశారు.సమస్యను జటిలం కాకుండా చూడాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఆయన రిజిస్టర్ లో సంతకం చేసి గోదావరి పరిరక్షణ ఉద్యమానికి మద్దతు ప్రకటించారు.టీ.కే.విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛందంగా వచ్చి, తన దీక్షకు సంఘీభావం తెలిపిన జేడీ లక్ష్మీనారాయణకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 19 వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జుం ప చంద్రారెడ్డి, పినిశెట్టి సుబ్బరాజు,కొంచాడ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రి గోదావరి నదిపై మరో రోడ్డు కం రైలు వంతెన నిర్మించండి..



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి : రాజమండ్రి-కొవ్వూరును కలుపుతూ నిర్మించిన రోడ్డు కం రైలు వంతెన ప్రస్తుతం జీర్ణావస్థకు చేరుకుని ప్రమాదపుటంచున ఉందని, దాని స్థానే మరో కొత్త రోడ్డు కం రైలు వంతెన నిర్మించవలసిందిగా రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ జీని వైసీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ కోరారు. శుక్రవారం ఆయన రైల్వే శాఖ మంత్రిని స్వయంగా కలిసి ఇందుకు సంబంధించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైల్వే శాఖ మంత్రికి ప్రస్తుతం శిధిలావస్థలో ఉన్న రోడ్డు కం రైలు వంతెన పరిస్థితిని గూర్చి సమగ్రంగా ఎంపీ భరత్ వివరించారు. ఈ వంతెనను 1970లో జెస్సోప్ కనస్ట్రక్షన్ కంపెనీ నిర్మాణ పనులు ప్రారంభించిందని, 1974 ఆగస్టు16న అప్పటి భారత రాష్ట్రపతి ఫకృద్దీన్ అలీ అహ్మద్ చే ప్రారంభించినట్టు తెలిపారు. ఆసియాలోనే మూడవ అతి పెద్ద రైల్వే వంతెనగా పేరుగాంచిందన్నారు. రాజమండ్రి- కొవ్వూరులను కలుపుతూ గోదావరి నదిపై 4.1 కిలోమీటర్ల పొడవు వంతెన రాష్ట్రంలోనే ఎంతో అందమైన వంతెనగా గుర్తించబడిందని, అయితే దాని జీవితం సుమారు 46 సంవత్సరాలు కావడంతో ఆ సమయం మించిపోయిందన్నారు. గత 48 సంవత్సరాలుగా రైల్వే, ఆర్ అండ్ బీ శాఖలకు విశేషమైన సేవలందించిందని చెప్పారు. ప్రస్తుతం ఈ వంతెనకు పలుచోట్ల హ్యాండ్ రైల్స్, ఫుట్ పాత్ లు దెబ్బతిన్నాయని, ఉక్కు మార్గాలు కూడా దెబ్బతిన్న విషయాన్ని రైల్వే అధికారులు, ఆర్ అండ్ బీ అధికారులు గుర్తించారన్నారు. వంతెనకు ఇరువైపులా మొత్తం ఉక్కు మార్గాలను 2.928 కిలోమీటర్ల పొడవునా తక్షణమే మార్చాలని మంత్రికి ఎంపీ భరత్ వివరించారు. అనేక ప్రదేశాలలో ఫుట్ పాత్ లు కూలిపోయాయని చెప్పారు. గతంలో లాక్ డౌన్ సమయంలో దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో మరమ్మతు పనులు చేపట్టినా, అలాగే ఆర్ అండ్ బీ అధికారులు అనేక సార్లు మరమ్మతు పనులు చేసినా ఫలితం లేకపోయిందని మంత్రికి తెలిపారు. ఏ సమయంలో ఏ ఉపద్రవం తెస్తుందోననే భయం వాహనదారులు, ప్రయాణికులలో ఉందన్నారు. పూర్వపు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల మధ్య రాకపోకలకు ఈ వంతెనే ప్రధానమని, ప్రస్తుతం జీర్ణావస్థకు చేరిన రోడ్డు కం రైలు వంతెనకు బదులు మరొక రోడ్డు కం రైలు వంతెన నిర్మించడం చాలా అవసరమని ఎంపీ భరత్ తెలిపారు. రైల్వే ట్రాఫిక్ సమస్యలు నివారించడానికి కొత్త వంతెన (రోడ్డు కం రైలు వంతెన) చాలా అవసరమని రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ జీకి ఎంపీ మార్గాని భరత్ రామ్ కోరారు. అలాగే అనపర్తి, నిడదవోలు రైల్వేస్టేషన్లో జన్మభూమి ఎక్స్ప్రెస్ హాల్ట్ లకు తగు నిర్ణయం తీసుకోమని ఎంపీ భరత్ మంత్రిని కోరారు. రైల్వే శాఖ మంత్రిని ఎంపీ భరత్ తోపాటు కాకినాడ ఎంపీ వంగా గీతా విశ్వనాధ్ కూడా ఉన్నారు.

## గుడివాడ మున్సిపల్ ఎస్ పి ఎస్ స్కూల్ మడకా ప్రసాద్ ఆధ్వర్యంలో కోకో టీమ్



ది.14.12.22వ తేదిన నాగార్జున యూనివర్సిటీలో స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఆంధ్రప్రదేశ్ జాతీయ ఖేలో ఇండియా ఖో-ఖో జట్టులు ఏంపిక జరిగినది. ఈ ఏంపిక కార్యాక్రమంలో గుడివాడ ఎస్. పి. ఎస్ మునిసిపల్ ఉన్నత పాఠశాల క్రీడాకారుడు కే. జగదీశ్ జాతీయ ఖేలో ఇండియా పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఏంపిక కాబడినది. ది.29.01.23 నుండి ఓవల్ పూల్ (మధ్యప్రదేశ్) నందు జరిగే జాతీయ ఖేలో ఇండియా పోటీలకు ఆంధ్రా జట్టుకు ప్రాతినిధ్యం వహిచడం జరుగుతుంది. ఈ జాతీయ ఖేలో ఇండియా ఖో-ఖో పోటీలకి అయినా క్రీడాకారుడుని రాష్ట్ర అధ్యక్ష క్రాయాదృసులు టి. ఎస్. ర్. కే ప్రసాద్,ఎమ్ సీతారామిరెడ్డి, పాఠశాల ప్రధానో పాధ్యాని టి. ఎమ్.ఈ రాణి, పాఠశాల సిబంది అభినందనలు తెలిపేరు .మడకా ప్రసాద్ కార్యదర్శి కృష్ణాజిల్లా కోకో సంఘం

## ఒప్పిచెర్ల మాజీ సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపిన ఎస్సీ కాలనీ వాసులు



కారంపూడి..డిసెంబర్23...ప్రజాపాలన... ప్రతినిధి.... మండలం లో నీ ఒప్పిచర్ల గ్రామం ఎస్సీ కాలనీలో పంచాయితీ మోటర్ చెడిపోవటంతో గత పది రోజుల నుండి మంచినీరు లేక ఎస్సీ కాలనీవాసులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. మంచినీరు లేక ఎస్సీ కాలనీవాసులు ఊళ్లోకి వెళ్లి నీరు తెచ్చుకోవలసిన పరిస్థితి. ఇది గమనించిన ఒప్పిచర్ల మాజీ సర్పంచ్ రామినేని లక్ష్మీ ఆంజనేయులు మోటార్ను పరిశీలించి,30 వేల రూపాయలతో కొత్త మోటారు కొనుగోలు చేసి ఎస్సీ కాలనీలో పంచాయితీ మోటార్ కి బిగించడం జరిగింది. పదవి లేకపోయినా అడగగానే పంచాయితీ బావిబోర్లో కొత్త మోటర్ కొనుగోలు చేసి ఎస్సీ కాలనీకి నీళు అందించినందుకు, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎస్సీ కాలనీ వాసులందరికీ ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## రాజమహేంద్రవరం మహిళా కరాగారాన్ని పరిశీలించిన సివిల్ జడ్జి కె. ప్రత్యూష కుమారి..



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రత్యూష కుమారి రాజమహేంద్రవరం మహిళా కారాగారాన్ని సందర్శించారు. అక్కడున్న మహిళా ఖైదీలతో మాట్లాడారు, సౌకర్యాలను, సదుపాయాలను పరిశీలించారు. వారికి ఏ విధమైన అసౌకర్యాలున్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కి తెలియజేయాలని చెప్పారు. కుటుంబ సమస్యలు, వారి పిల్లల చదువులకు సంబంధించిన సమస్యలు, పెన్షన్లు తదితర సమస్యలను ఈ సంస్థ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అక్రమ సంపాదన కోసం కానీ క్షణికావేశంలో కానీ నేరాలకు పాల్పడితే వారికి కాకుండా వారి కుటుంబ సభ్యులకి కూడా నష్టం వాటిల్లుతుందని తెలిపారు. జిల్లా సేవాధికార సంస్థ విధులు, ఉచిత న్యాయ సహాయం, ఉచిత న్యాయ సలహాలు మరియు మహిళల చట్టాల గురించి వివరించారు.

## రైతుకు వ్యతిరేకంగా వ్యవహరించిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 23:, వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్నం పెట్టే రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని జనసేన పార్టీ జిల్లా నాయకులు పాలంకి సారధి ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని గుడివాడ పరిసర ప్రాంతాలలో వ్యవసాయం చేసే రైతుల, కౌలు రైతుల సమస్యలను జనసేన నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసే విషయంలో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని రైతులు జనసేన నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైసిపి ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని, రాబోవు రోజుల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని జనసేన జిల్లా నాయకులు పాలంకి సారథి అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సందు పవన్, ఆర్కె మీరా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకసారి తూకం వేసిన తరువాత మళ్ళీ,తూకం పేరుతో దోపిడీ: తెలుగు యువత అధ్యక్షులు శివప్రసాద్



గోకవరం ప్రజాపాలన డిసెంబర్ 23.: ఆర్.బి.కె లు ద్వారా ధాన్యాన్ని రైతు దగ్గర తూకం వేసి కొనే టప్పుడే ఆ తరుగు, ఈ తరుగు అంటూ, 4కేజి లు కోతవిధిస్తూకొంటున్నారని, తీరా రైతు అమ్మిన ఆదాన్యం మిల్లరు వద్దకు వెళ్ళేసరికి మళ్ళీ మిల్లరు కాటవేసి, ఆర్.బి.కె తూకానికి, మా తూకానికు తేడా ఉందంటూ,తేడా వచ్చిన కేజీలకు, కేజీ కి 20/- చప్పున డబ్బులు వసూలు చేస్తున్నారని,ఒకసారి రైతు దగ్గర తూకం వేసుంకుని వెళ్లిన తరువాత,మళ్ళీ ఈ దోపిడీ ఏమిటని,మండల తెలుగు యువత అధ్యక్షుడు గుండా శివప్రసాద్ ప్రకటనలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇప్పటికే రైతులు పండించిన ధాన్యం పట్టడానికి సకాలంలో సరైన సంచులు కూడా ఏర్పాటు చేయలేదన్నారు.ఆ సంచులు కూడా మొత్తం చిరిగి పోయి,చీకి పోయి ఉన్నాయని,కొత్త సంచులు మిల్లర్లు అట్టి పెట్టుకుని,వారి దగ్గరున్న పనికి రాని సంచులను రైతులకు ఇస్తున్నారని,శివప్రసాద్ ఆరోపించారు.దేశానికి వెన్నెముక అని చెప్పే రైతును వైసిపి ప్రభుత్వం దారుణం గా ఇబ్బందులకు గురి చేస్తోందని శివప్రసాద్ అన్నారు.

## మండల పరిషత్ నిధులతో ఎస్సీ కమ్యూనిటీ భవనం రేకు షెడ్ నిర్మాణం: ఎంపీపీ శ్రీవల్లి వీరబాబు



గోకవరం ప్రజాపాలన డిసెంబర్ 23: గోకవరం మండలం సంజీవ్ నగర్ కాలనీలో ఎస్సీ కమ్యూనిటీ భవన రేకు షెడ్ల నిర్మాణం చేస్తున్నట్లు ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు తెలిపారు అంబేద్కర్ యువజన సంఘం మరియు అరుంధతి యువజన సంఘానికి మండల పరిషత్ విధులతో జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ఆదేశాల మేరకు అంబేద్కర్ యువజన సంఘానికి రెండు లక్షలు అరుంధతి సంఘానికి రెండు లక్షలు మంజూరు చేసి. కమ్యూనిటీ భవన రేకు షెడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఇప్పటివరకు అనేక గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ప్రజల వల్ల ఎన్నుకోబడిన మీము ప్రజలకు కావలసిన అవసరాలను తీరుస్తూ అభివృద్ధి పనులు చేస్తామని చెప్పారు ప్రజలకు ఏ అవసరమైన మండల పరిషత్ ద్వారా మేము ముందు ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ,రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ డైరెక్టర్ వరసాల కుమారి ప్రసాద్, విద్య కమిటీ చైర్మన్ చిన్నబ్బులు ,ఎంపీటీసీ 1 తోలేటి రమ్య శ్రీ ప్రసాద్, పంచాయతీ వార్డు మెంబర్ బోడుపాటి వీర చంద్రం, బిజ్జి రాజు, మందపాటి సతీష్,గారబరపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## వీ ఆర్ ఓ ల సమస్యల పరిషత్ సాయి శక్తుల కృషి చేస్తా: గుడివాడ డివిజన్ విఆర్ఓ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు గూడపాటి లక్ష్మణరావు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 23:. గుడివాడ డివిజన్ విఆర్ఓ అసోసియేషన్ సభ్యుల ప్రమాణ స్వీకారం గుడివాడ ఎన్జీవో హోమ్ లో ఘనంగా నిర్వహించారు.గుడివాడ డివిజన్ విఆర్ఓ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక మరియు ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని గుడివాడ ఎన్జీవోస్ హోమ్ లో గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను వి ఆర్ ఓ లు ఘనంగా సత్కరించారు. వి ఆర్ ఓ లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి సాయి శక్తుల కృషి చేస్తానని నూతన విఆర్ఓ అసోసియేషన్ అధ్యక్షుడు గూడపాటి లక్ష్మణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ అసోసియేషన్ కార్యదర్శి కొండబాబు, కోశాధికారి తుర్లపాటి భగవంతరావు, మరియు గుడివాడ డివిజన్ లోని పలువురు వి ఆర్ ఓ లు పాల్గొన్నారు.

## మరో నాలుగు నెలల్లో భారత్ నం.1.. రెండో స్థానానికి చైనా



ఢిల్లీ,: ఇప్పటివరకు ప్రపంచంలో అత్యధిక జనాభా గల దేశం ఏదంటే టక్కున చెప్పే సమాధానం చైనా అని.. కానీ ఇప్పుడు గర్వంగా మనమే అనే చెప్పుకునే రోజు త్వరలోనే రానుంది.మరో నాలుగు నెలల్లో జనాభాలో భారత్ చైనాను వెనక్కి నెట్టి ప్రపంచ నం.1గా అవతరించనుంది. ప్రస్తుతం చైనా జనాభా 141.5కోట్లు. భూమిపై ఉన్న మొత్తం జనాభాలో మూడో వంతు జనాభా చైనాలోనే ఉన్నారు. 2023ఏప్రిల్ నాటికి భారత్ జనాభా చైనాను అధిగమిస్తుందని నిపుణులు చెప్తున్నారు. ప్రస్తుత భారత జనాభా 139కోట్లుగా ఉంది. ఇటీవల చైనాలో జననాల సంఖ్య గణనీయంగా పడిపోయింది. గతేడాదిలో కేవలం 1.60కోట్ల జననాలు మాత్రమే నమోదయ్యాయి. ఆ దేశ మృతుల సంఖ్యతో పోల్చితే పెద్ద సంఖ్యేమీకాదు. ఇటు భారత్‌లోనూ అదే పరిస్థితి. 1950లో భారత సంతానోత్పత్తి రేటు సగటున 5.7 శాతంగా ఉండగా, అది ఇప్పుడు రెండుకు తగ్గింది.ఇక 1983లో చైనా జనాభా వృద్ధి రేటు 2 శాతంగా ఉండగా, ప్రస్తుతం 1.1 శాతం ఉంది. అంటే జననాల రేటు దాదాపు సగానికి పడిపోయింది. కొరియా, మలేసియా, తైవాన్, థాయ్‌లాండ్ వంటి తూర్పు ఆసియా దేశాలు, భారత్ కంటే ఆలస్యంగా జనాభా నియంత్రణ చేపట్టినప్పటికీ భారత్ కంటే ముందుగా సంతానోత్పత్తి స్థాయి తగ్గించడంతో పాటు, మాతాశిశు మరణాల రేటు తగ్గుదల, ఆదాయాల పెంపు, మెరుగైన జీవన ప్రమాణాలను సాధించాయి. ఐతే కొన్ని దశాబ్దాలుగా భారత్‌లో జనాభా వృద్ధి రేటు తగ్గుతోంది. తాజాగా మరణాల రేటు తగ్గిపోవడం, ఆయుర్దాయం పెరగడంతో పాటు ఆదాయం కూడా పెరిగింది. దీంతో జననాలు మునుపటి కంటే తగ్గటానికి దోహదపడ్డాయి. అలాగే ప్రపంచంలో 25 ఏళ్ల లోపు ఉన్న ప్రతీ అయిదుగురిలో ఒకరు భారతీయు కావడం విశేషం. మన దేశ మొత్తం జనాభాలో 47 శాతం జనాభా25 ఏళ్లలోపు వారే ఉన్నారు. 1947లో భారతదేశ ప్రజల సగటు వయస్సు 21 సంవత్సరాలుగా ఉండిరది. ఆ సమయంలో 60 ఏళ్ల పైబడిన వారు కేవలం 5 శాతం మంది మాత్రమే ఉన్నారు. కానీ ఇప్పుడు భారత దేశ ప్రజల సగటు వయసు 28 సంవత్సరాలకు పైగా ఉంది. 60 ఏళ్లు దాటిన వారి సంఖ్య 10 శాతంగా ఉంది.


## భూపతి కోటిరెడ్డి డివిజన్లో ఎమ్మెల్యే వెలంపల్లికి హారతులతో స్వాగతం పలికిన మహిళలు



ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కార్పొరేటర్ భూపతి కోటిరెడ్డి 43వ డివిజన్లో ఎమ్మెల్యే వెలంపల్లికి హారతులతో ఘనంగా స్వాగతం పలికిన స్థానిక మహిళలు. 151వ రోజు శుక్రవారం నాడు గడప గడపకు మన ప్రభ్యుత్వం కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ఆయా ప్రాంతాలలో పర్యటించి గడప గడపకు వెళ్లి ప్రజలకు ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వ పరంగా జరిగిన సంక్షేమ పథకాల వివరాలు తెలియచేస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ. అందరికీ అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కొన్ని రోడ్లు బాగోలేదు త్వరలోనే అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. కొన్ని కరెంట్ ఫో పాడై వున్నాయి అవి కూడా త్వరితగతిన అభివృద్ధి చేస్తాం అన్నారు. అనునిత్యం ప్రజలకు మంచి చేసేందుకే ప్రజల వద్ద కు వెళ్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో 43వ డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటి రెడ్డి,డివిజన్ నాయకులు కార్యకర్తలు,వివిధ డివిజన్ల కార్పొరేటర్ల,వివిధ కార్పొరేషన్లచేర్మెన్లు,డైరెక్టర్లు,పార్టీ నాయకులూ, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది వాలంటరీస్ మరియు నగరపాలక సంస్థ మరియు రెవిన్యు అధికారులు తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## దోమల వ్యాప్తిని అరికడదాం! ప్రజారోగ్యాన్ని రక్షిద్దాం

### గూడెం సబ్ యూనిట్ అధికారి లక్ష్మణరావు పిలుపు




నల్లజర్ల:దోమల నియంత్రణ అందరి బాధ్యత, అందుకై దోమలవ్యాప్తిని అరికడదాం.. ప్రజారోగ్యాన్ని పరిరక్షిద్దాం... అంటూ శుక్రవారం వైద్య ఉద్యోగులు ర్యాలీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నల్లజర్ల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మారెళ్ళమూడి, జగన్నాధపురం గ్రామాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు తాడేపల్లిగుడెం సబ్ యూనిట్ అధికారి వై.వి.లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ, దోమల నివారణ చర్యల్లో భాగంగా దోమతెరలు వాడడం, ఇంటి కిటికీలకు, తలుపులకు జాలీలు బిగించుకోవడం, ఇంటి లోపల, బయట నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించడం తప్పనిసరన్నారు. నీటి తొట్టెలను ప్రతీ వారంరోజులకొకసారి ఖాళీ చేసి తిరిగి నింపుకోవాలన్నారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమాల్లో భాగంగా నీటి నిల్వలలో దోమలు అభివృద్ధి చెందకుండా పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుటం, నీటినిల్వలు ఉండు ప్రదేశాలలో 'అబేటు' స్ప్రే చేయాలని లక్ష్మణరావు వివరించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న ఆరోగ్య కార్యక్రమాల అమలు సర్వే ను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో జగన్నాధపురం సచివాలయం ఆరోగ్య కార్యదర్శి యస్.కె.నాగరాజ్యం, ఆరోగ్య సహాయకులు వెంకటస్వామి, ఆశా కార్యకర్తలు అయినాల సుజాత, కె.ఆదిలక్ష్మి, వార్డు వాలంటీర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొత్త వేరియంట్ కలవరం వేళ..

## చుక్కల మందు టీకాకు కేంద్రం ఆమోదం



దిల్లీ: ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ కేసులు పెరుగుతోన్న నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి కేంద్రం అన్ని చర్యలు చేపడుతోంది..ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు అదేశాలు అందాయి. ఈ క్రమంలోనే దేశీయ ఫార్మా సంస్థ భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన రెండు చుక్కల నాసికా టీకా కు ఆమోదం తెలిపినట్లు శుక్రవారం కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. ప్రస్తుతం దేశం నిర్వహిస్తున్న టీకా కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నుంచి టీకా అందుబాటులో ఉండనుంది. ప్రస్తుతానికి ప్రైవేటు ఆసుపత్రుల్లోనే లభ్యం కానుంది. అయితే, ఇప్పటికే కొవిషీల్డ్, కొవాగ్జిన్ టీకాలు తీసుకున్నవారు ఈ నాసికా టీకాను హెటిరోలాగస్ బూస్టర్‌గా తీసుకోవచ్చని అధికారిక వర్గాలు వెల్లడించాయి. భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన ఈ చుక్కల మందు టీకా 'ఇన్‌కొవాక్'ను బూస్టర్ డోసుగా వినియోగించేందుకు డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా నవంబర్‌లో అత్యవసర అనుమతి ఇచ్చింది. ఇప్పుడు దీనికి కేంద్రం ఆమోదం లభించగా.. శుక్రవారం సాయంత్రం నుంచి కొవిన్ ప్లాట్‌ఫాంలో అందుబాటులోకి రానుంది. మనదేశంలో 18 ఏళ్ల వయసు దాటిన వారు ఈ టీకా వినియోగించేందుకు వీలుందని అధికారిక వర్గాలు తెలిపాయి..

**కొత్త మార్గదర్శకాల దిశగా కేంద్రం..**

ప్రపంచ దేశాల్లో కేసులు భారీగా వెలుగుచూస్తుండడంతో క్రిస్మస్, కొత్త సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్రం సరికొత్త మార్గదర్శకాలను సిద్ధం చేస్తోంది. దీనిలో భాగంగా మంగళవారం నుంచి దేశవ్యాప్తంగా ఆసుపత్రుల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. 'మహమ్మారి ఇంకా ముగిసిపోలేదు. ఈ పండగ సీజన్‌లో అందరు కొవిడ్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించడం ఆవశ్యకం. చైనా, కొరియా, బ్రెజిల్ నుంచి ప్రారంభమైన కొవిడ్.. దక్షిణాసియాకు వ్యాపించింది. 20 నుంచి 35 రోజుల్లో భారత్‌కు వచ్చింది. తాజా పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి' అని కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా నమోదవుతోన్న 81.2 శాతం కొత్త కేసులు కేవలం పది దేశాల్లోనే వెలుగుచూస్తున్నాయని, ఈ జాబితాలో జపాన్ ముందువరుసలో ఉందని తెలిపింది. ప్రస్తుతం చైనాలో ఆర్ ఫ్యాక్టర్ 16గా ఉందని పేర్కొంది. అలాగే చైనాలో కనిపిస్తోన్న ఉద్ధృతికి గల కారణాలను ప్రస్తావించింది. మెరుగైన సామర్థ్యంలేని టీకాలు, తక్కువస్థాయి వ్యాక్సినేషన్, జీరో కొవిడ్ వ్యూహం వల్ల సంబంధిత నిరోధకత లభించకపోవడం, ఒక్కసారిగా ఎత్తివేసిన ఆంక్షలు అక్కడి పరిస్థితి కారణమని అధ్యయనాలను ఉటంకించింది.

## రాజకీయ నాయకుల మాటలు సరికాదు :ఏపీటీఎఫ్ 1938




విజయవాడ:"మీ మండలంలో విద్యార్థులకు ట్యాబుల పంపిణీ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించాలని, లక్షల జీతాలు తీసుకుంటున్నారు కాబట్టి వచ్చిన వారందరికీ సమోసాలు ,టీ ,కాఫీ ,ఇవ్వండి" అని మండల విద్యాశాఖ అధికారులను రాజకీయ ప్రతినిధులు ఆదేశించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సాంబశివుడు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని అయితే అందుకు అయ్యే ఖర్చులకు ఎలాంటి నిధులు కేటాయించలేదని వారు అన్నారు. రాజకీయ ప్రతినిధులు మండల విద్యాశాఖ అధికారులకు ఫోన్లు చేసి వేదిక, సామియానాలు, కుర్చీలు, బ్యానర్లు వచ్చిన వారందరికీ టీ ,కాఫీ, బిస్కెట్స్, సమోసాలు సమకూర్చాలని ఆదేశించడం సరైన విధానం కాదని, మరో ప్రక్క ఉపాధ్యాయులు లక్షల్లో జీతాలు తీసుకుంటున్నారని వాటిలో నుంచి ఖర్చు పెట్టండి అని ఆదేశాలు ఇవ్వడం అప్రజా స్వామీకము అని వారన్నారు, ఇలాంటి విధానాలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

26వ తేదీన కలెక్టరేట్ వద్ద ధర్నా

ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్లకు రావాల్సిన ప్రావిడెంట్ ఫండ్ , ఎపిజిఎల్ఐ లోన్లు మరియు క్లెయిమ్స్ సరెండర్ బిల్లులను, పెండింగ్లో ఉన్న ఏడు డిఏల బకాయిలను ,జనవరి 2022 ,జూలై 2022 నుండి చెల్లించాల్సిన డి ఏ లను వెంటనే ప్రకటించి అమలు చేయాలని, అలాగే ప్రతి నెల 1 వ తేదీననే వేతనాలు జమ చేయాలని తదితర డిమాండ్ల సాధనకు ఈనెల 26వ తేదీన నంద్యాల జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున ధర్నాలో ఏపీటీఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు ,ఉద్యోగులు, పెన్షనర్లు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో నాయకులు యం. పుల్లయ్య, ఆర్. జయరాం, ఎం .పవన్ కుమార్ ,ఎ. మునిస్వామి, గోపాల్ రావు, ఎస్. మహబూబ్ బాషా, కాతా వెంకటరామిరెడ్డి, నగిరి. వెంకటేశ్వర్లు, జిపి.గురువయ్య, రమణ , మద్దిలేటి, రమణ యాదవ్ ,రామాంజనేయులు, వెంకటరమణ, రవికుమార్, బాల వెంకటేశ్వర్లు, విజయ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెల్లవారుజామున అమ్మవారికి సుప్రభాత సేవ

### ఆలయ ప్రధాన అర్చకులు ఆగమ ప్రవర దైవజ్ఞ బ్రహ్మ శ్రీ మోదుకూరి కిరణ్ శర్మ



శ్రీకాకుళం జిల్లా న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ శ్రీ శ్రీ సంతోషి మాత అమ్మవారి దేవస్థానము పాత శ్రీకాకుళం శ్రీకాకుళం జిల్లా లో ఎంతో ప్రసిద్ధి చెందిన ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు కోటి వరాల తల్లి భక్తులు పాలిట కల్ప వల్లి భక్తుల కోరికలు తీర్చే శ్రీ సంతోషిమాత అమ్మవారి దేవస్థానములో మార్గశిర మాసం సందర్భంగా అమావాస్య శుక్రవారం తెల్లవారుజామున అమ్మవారికి సుప్రభాత సేవ, మహాగణపతిపూజ మహాన్యాస పూర్వక ఏకాదశ నమక చమక సహిత పంచసూక్తములతో అభిషేకం అర్చన నిత్య పూజలు అష్టోత్తర శతనామార్చన పూజ అర్చన సహస్రనామార్చనా పూజ సేవ, శ్రీ సంతోషి మాత అమ్మవారి జపం దుర్గ సూక్తం పారాయణం కుంకుమ పూజ శ్రీ లలిత సహస్రనామా పారాయణం విశేష పూజలు అర్చన మహానివేదన మహా హారతి వేదపారాయణం వేద ఆశీర్వచనము అమ్మవారి ఉపాసకులు ఆలయ పండితులు ఆలయ ప్రధాన అర్చకులు ఆగమ ప్రవర దైవజ్ఞ బ్రహ్మ శ్రీ మోదుకూరి కిరణ్ శర్మ ఆధ్వర్యంలో వైభవంగాజరిగాయి శుక్రవారం తెల్లవారుజామున నుండి భక్తులు కుంకుమ పూజలు జరిపించుకొని అమ్మవారిని దర్శించుకున్నారు శ్రీ అమ్మవారి సేవలో ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మోదుకూరి కిరణ్ శర్మ

## వినియోగదారులు జాగృతం కావాలి....



శ్రీకాకుళం : వినియోగదారుడు చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే న్యాయాన్ని పొందే అవకాశం ఉంటుందని కన్స్యూమర్ డిస్పూట్ రిడ్రెసెల్ కమిషన్ చైర్మన్ రఘుపాత్రుని చిరంజీవి అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఆసరా సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని గీతం డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయనముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ 50 లక్షల లోపు వస్తువులకు సంబంధించి జిల్లా కమిషన్ దృష్టికి తీసుకురావచ్చునని, ప్రతి 10 లక్షలకు కేవలం 200 మాత్రమే కోర్టు ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. వినియోగదారులు న్యాయవాది లేదా స్వచ్ఛంద సంస్థలు స్వయంగా వారు కూడా రూపాయి ఖర్చు లేకుండా వినియోగదారుల కమిషన్ ద్వారా న్యాయం పొందే అవకాశం ఉందన్నారు. జిల్లా సివిల్ సప్లయ్స్ అధికారి డి.వి.రమణ మాట్లాడుతూ చట్టాలపై అవగాహన లేకపోతే వినియోగదారుడు పోరాడే అవకాశమే ఉండదన్నారు. లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ వై.విశ్వేశ్వరరావు మాట్లాడుతూ తూనికలు, కొలతల్లో ఎటువంటి మోసాలు జరిగినా తమ దృష్టికి తీసుకురావచ్చునన్నారు. ఆసరా జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంజి ఎజ్రా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ న్యాయవాది గేదెల ఇందిరాప్రసాద్, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్, మీడియా జేఏసీ కన్వీనర్ ఎస్.జోగినాయుడు, రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతి ఫ్రెడరిక్ ప్రసంగించారు. వినియోగదారుల హక్కులు, బాధ్యతలు అవగాహనపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు చిరంజీవి చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గీతం కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, పలువురు అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్.బి.కేల ద్వారానే రైతులకు మద్దతు ధర లభిస్తుంది: సంయుక్త కలెక్టర్ నవీన్




శ్రీకాకుళం జిల్లా న్యూస్ : రైతు భరోసా కేంద్రాల ద్వారానే ధాన్యం రైతులకు మద్దతు ధర లభిస్తుందని జిల్లా సంయుక్త కలెక్టర్ నవీన్ అన్నారు. శుక్రవారం తన పర్యటనలో భాగంగా మందస మండలం సొండిపూడి గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. రైతులకు మేలు చేయడం కోసం ప్రభుత్వమే రంగంలోకి దిగిందన్నారు. రైతులు గుర్తించి ప్రభుత్వం కల్పించే మద్దతు ధరకు ఆర్.బి కేల వద్ద తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని ఆయన కోరారు. ఎట్టి పరిస్థితులలో రైతులు నష్టపోవద్దని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రైతులకు ఏటువంటి సమస్య లేకుండా ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలనీ సంబంధిత అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు. ఈ పర్యటనలో ఎం.పి.డి.ఓ, తహశీల్దార్లు, ఉప తహశీల్దార్లు, మండల, గ్రామ వ్యవసాయ అధికారులు, అర్.బి.కె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో క్రిస్మస్ వేడుకలు: జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్



శ్రీకాకుళం జిల్లా న్యూస్ : ప్రశాంత వాతావరణంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ పేర్కొన్నారు. స్థానిక కరుణ సమాజంలో రెడ్ క్రాస్ సంస్థ మరియు అప్ హెూల్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్మస్ కేకును కట్ చేసి పిల్లలకు తినిపించారు. అనంతరం 45 మంది కుష్టు వ్యాధిగ్రస్తుల కుటుంబాలకు కందిపప్పు, గోధుమ పిండి, గోధుమ నూక, ఆయిల్, సేమియా, సగ్గు బియ్యం,బెల్లం, పంచదార, బియ్యం మరియు చెప్పులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. తొలుత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలను వేసి నివాళులు అర్పించిన కలెక్టర్ మాట్లాడుతూ క్రీస్తు బోధనలు అనుసరణీయమని, పొరుగువారిని ప్రేమించాలని క్రీస్తు చెప్పారని తెలిపారు. కోవిడ్ మళ్లీ మొదలైందని, కావున ప్రతి ఒక్కరూ సామాజిక దూరం పాటిస్తూ, మాస్కులు ధరించి, చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కోవిడ్ రాకుండా అందరూ క్రీస్తుని ప్రార్థించాలని కోరారు. తమకు అంత్యోదయ కార్డులు, తమ పిల్లలకు ఉద్యోగకల్పన కల్పించాలని కరుణ సమాజంలోని బాధిత కుటుంబాలు కోరారని, వాటిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ పి.జగన్మోహన్ రావు, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, అప్ హెూల్డ్ చైర్మన్ అంజూరు ఫిలిప్ తిమోతి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సుప్రజ, స్వర్ణ కుమారి, సత్యనారాయణ, కరుణ సమాజం కుటుంబాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్కడ పుష్పరాజ్ దుకాణం సర్దేశాడా?

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ నటించిన సపాన్ ఇండియా మూవీ 'పుష్ప'. లెక్కల మాస్టారు లెక్కలు వేసుకుని మరీ ఏడాది క్రితం హడావిడిగా రిలీజ్ చేసిన ఈ మూవీ వరల్డ్ వైడ్ గా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. బన్నీ నటించిన సినిమాల్లో అత్యధిక వసూళ్లని రాబట్టిన తొలి సినిమాగా రికార్డు సాధించింది. ఉత్తరాదిలోనూ సత్తా చాటి అక్కడ కూడా వంద కోట్లకు పైనే రాబట్ట ట్రేడ్ వర్గాలు అవాక్కయ్యేలా చేసింది. అయితే ముందస్తు ప్లాన్ తో భారీ స్థాయిలో ఉత్తరాదిలోనూ ప్రమోట్ చేసి వుంటే 'పుష్ప' వసూళ్ల ఫిగర్ మరోలా వుండేది. సినిమావిడుదలై ఏడాది కావస్తున్న నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఐదు భాషల్లో భారీ క్రేజ్ ని సొంతం చేసుకున్న ఈ మూవీతో



ఇంటర్నేషనల్ గా మరింత గుర్తింపుని సొంతం చేసుకోవాలనే ఆలోచనలో భాగంగా మేకర్స్ ఈ మూవీని డిసెంబర్ 8న భారీ స్థాయిలో రష్యాలో విడుదల చేశారు. సినిమా ప్రమోషన్స్ కోసం చిత్ర బృందం రష్యా రాజధాని మాస్కోలో భారీ స్థాయిలో ప్రమోషన్స్ ని నిర్వహించింది. అక్కడ మీడియాలో పలు డిబేట్ లలో పాల్గొంది. దీంతో రష్యా వాసుల్లో సినిమాపై భారీ క్రేజ్ మొదలైంది. పుష్ప' పాపులర్ డైలాగ్ లని అక్కడి ప్రేక్షకులు చెప్పడం రీల్స్ చేయడం చేశారు. అక్కడ ఆ క్రేజ్ ని చూసి పుష్ప రాజ్ రష్యా బాక్సాఫీస్ ని రఫ్ఫాడించడం ఖాయం అనుకున్నారంతా. మేకర్స్ కూడా అక్కడ ప్రమోషన్స్ కోసం ఏకంగా మూడు కోట్ల వరకు ఖర్చు చేశారట. అయితే ఇంతగా ప్రమోషన్స్ ని నిర్వహించి నా రష్యన్ లు పుష్పరాజ్ ని చూడటానికి ఆసక్తిని చూపించ లేదని తెలుస్తోంది. తాజా పరిణామాల నేపథ్యంలో రష్యాలో పుష్పరాజ్ దుకాణం సర్దేసినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇది మేకర్స్ కి బిగ్ సాక్ గా చెబుతున్నా రు. మరో విషయం ఏంటంటే ఈ మూవీ ప్రమోషన్స్ కోసం మేకర్స్ ఖర్చు చేసిన 3 కోట్లని కూడా ఈ సినిమా రాబట్టలేక అక్కడ చేతులెత్తేసిందట. దీంతో ప్రమోషన్స్ ఖర్చు కూడా మేకర్స్ కి రాలేదని పలువురు వాపోతున్నారు. ఆర్ఆర్ఆర్' ఆస్కార్ కు నామినేషన్ ని సాధించిన వేళ బన్నీ 'పుష్ప'కు ఇలాంటి పరాభవం దక్కడంతో టీమ్ అంతా షాక్ లో వున్నారట.

# హిట్ యూనివర్స్ లోకి డీసీపీ రామచంద్ర!



దక్షిణాదిలో ఇప్పుడు మల్టీవర్స్ కాన్సెప్ట్ ట్రెండ్ గా మారుతోంది. సినిమాటిక్ యూనివర్స్ నేపథ్య సినిమాలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టే అవకాశం వుండటం.. ఈ తరమా సినిమాలు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగిస్తుండటంతో కొంత మంది దర్శకులు మల్టీవర్స్ ని సృష్టిస్తూ సినిమాటిక్ యూనివర్స్ నేపథ్యంలో సినిమాలని తెరపైకి తీసుకొస్తున్నారు. ఇప్పటికే 'విక్రమ్' సినిమాతో మల్టీవర్స్ ని సృష్టించిన లోకేష్ కనగరాజ్ త్వరలో విజయ్ మీరోగా తెరకెక్కిస్తున్న ప్రాజెక్ట్ ని కూడా ఇదే ఫార్ములతో తెరపైకి తీసుకురాబోతున్నాడు. ఇదే తరహా ఫార్ములాతో తెలుగులోనూ మరి కొన్ని సినిమాలకు క్రేజీ దర్శకులు శ్రీకారం చుట్టబోతున్నారు. ఇదిలా వుంటే ఇదే ఫార్ములాతో దర్శకుడు శైలేష్ కొలను 'హిట్' మూవీ సిరీస్ లని తెరపైకి తీసుకొస్తున్న విషయం తెలిసిందే. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా 'హిట్' మూవీని తెరకెక్కించిన శైలేష్ కొలను దీనికి సీక్వెల్ గా 'హిట్ 2'ని అడివి శేష్ తో రూపొందించాడు. రీసెంట్ గా హీరో నాని నిర్మించిన ఈ మూవీ విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్ గా త్వరలో 'హిట్ 3'ని పట్టాలెక్కించబోతున్నాడు. హిట్ సిరీస్ లని నిర్మించిన హీరో నాని ఈ ఫ్రాంచైజీలో భాగంగా తెరపైకి రానున్న 'హిట్ 3'లో రూత్ లెస్ పోలీస్ ఆఫీసర్ గా నేచురల్ స్టార్ నాని కనిపించబోతున్నాడు. 'హిట్ 2' ఎండింగ్ లో నాని పాత్రని పరిచయం చేస్తూ 'హిట్ 3' హీరో ఎవరు? .. ఎలా వుంటుందో క్లారిటీ ఇచ్చేశారు. ఈ సీక్వెల్ కు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో తెలియనున్నాయి. ఇదిలా వుంటే హిట్ యూనివర్స్ లోకి డీసీపీ రామచంద్ర ఎంటర్ కాబోతున్నారని తెలిసింది.

# రెట్టించిన ఉత్సాహంతో రంగంలోకి సమంత!



స్టార్ హీరోయిన్ సమంత అనారోగ్యానికి గురవ్వడంతో అన్నిరకాల షూటింగ్ లు ఎక్కడికక్కడ నిలిచిపోయిన సంగతి తెలిసిందే 'ఖుషీ' షూటింగ్ సమంత సెట్స్ కు వస్తే తప్ప ముందకెళ్లలేని పరిస్థితి కనిపిస్తుంది. విజయ్ దేవరకొండ సహా ఇతర నటీనటుల పై సీన్స అన్ని పూర్తయ్యాయి. సమంత పై సన్నివేశాలు మాత్రమే బ్యాలెన్స్ ఉన్నాయని సమాచారం. ఈ నేపథ్యంలో ఖుషీ టీమ్ ఆమె వచ్చే వరకూ వెయిట్ చేయడం తప్ప చేసేదేం? లేదు. అలాగే బాలీవుడ్ షూటింగ్ లు డిలే అవుతున్నాయి. ఈ నేపథ్యంలో సమంత పై నెట్టింట ప్రచారం పతాక స్థాయికి చేరుతోంది. సామ్ షూటింగ్ కి వెళ్లకపోవడంతో బాలీవుడ్ సినిమాలు అమెను తప్పిస్తున్నాయని..కొత్త హీరోయిన్ల కోసం యూనిట్లు అన్వేషణ చేస్తున్నట్లు బాలీవుడ్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఇదే కోవలో 'ఖుషీ' టీమ్ సైంత మరికొన్ని రోజులు వెయిట్ చేసి చివరిగా హీరోయిన్ తీసుకునే దిశగా నిర్ణయం తీసుకున్నా? ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని వినిపిస్తుంది. ఈ నేపథ్యంలో తాజాగా సమంత రెట్టించిన ఉత్సాహంతో షూటింగ్ కి సన్నదం అవుతున్నట్లు సన్నిహిత వర్గాల నుంచి తెలుస్తుంది. సమంత ఇప్పటికే కోలుకుందని...ఆరోగ్యం అంతా బాగానే ఉందని...బ్యూటీ విషయంలో ఎలాంటి మార్పులు రాలేదని అంటున్నారు.

# టిల్లు టీమ్ లోకి అనుపమ అందుకే తిరిగొచ్చేసిందా?

సిద్దూ జొన్నలగడ్డ నటించిన రొమాంటిక్ క్రైమ్ కామెడీ 'డీజే టిల్లు'. విమల్ కృష్ణ డైరెక్ట్ చేసిన ఈ మూవీ చిన్న సినిమాల్లో అనూహ్య విజయాన్ని సాధించిన ఔరా అనిపించింది. వసూళ్ల పరంగానూ భారీ సినిమాలకు ధీటుగా కలెక్షన్ లని రాబట్టి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. కేవలం రూ. 4 కోట్ల బడ్జెట్ తో నిర్మించిన ఈ మూవీ వరల్డ్ వైడ్ గా బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ. 30 కోట్లు రాబట్టి ఆశ్చర్య పరిచింది. దీంతో ఈ మూవీకి సీక్వెల్ ని తెరపైకి తీసుకురావాలనుకున్నారు. 'టిల్లు 2' పేరుతో సీక్వెల్ ని సిద్దూ జొన్నలగడ్డ హీరోగా రీసెంట్ గా మొదలు పెట్టారు. సితార ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. హీరోయిన్ నేహ శెట్టితో పాటు ఈ సీక్వెల్ కు దర్శకుడు కూడా మారిపోయాడు. నేహాశెట్టి స్థానంలో అనుపమ పరమేశ్వరన్ ని అనుకున్నారు. దర్శకుడిగా మల్లిక్ రామ్ వచ్చిచేరాడు. ఫస్ట్ షెడ్యూల్ పూర్తయిందో లేదో హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ అనివార్య కారణాల వల్ల తప్పుకుందని ప్రచారం జరిగింది. ఆ తరువాత ఆ ప్రచారం నిజమేనని తాను తప్పుకున్నానని ఇండైరెక్ట్ గా అనుపమ పరమేశ్వరన్ ప్రకటించింది. తన స్థానంలో 'ప్రేమమ్' 'శ్యామ్ సింగరాయ్' ఫేమ్ మడోన్నాసెబాస్టియన్ నటించనుందనే వార్తలు వినిపించాయి. అయితే ఫైనల్ గా తను కూడా సిద్దూ జొన్నలగడ్డ పక్కన సెట్ కాదని తేలడంతో మళ్లీ టీమ్ అనుపమ పరమేశ్వరన్ నే సంప్రదించారట. ఈ ప్రాజెక్ట్ చేయాలని వచ్చిన ప్రతీ హీరోయిన్ బయటికి వెళ్లిపోతుండటంతో ఇప్పటికే 'టిల్లు2' నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. ఇలా హీరోయిన్ లు ఈ ప్రాజెక్ట్ నుంచి బయటికి వెళ్లిపోతుండటానికి కారణం సినిమాలో హీరో సిద్దూ జొన్నలగడ్డ కాంబినేషన్ లో ఇంటిమేట్ సీన్ లు ఎక్కువగా వుండటమేనని ఇన్ సైడ్ టాక్. ఆ సీన్ లు లిప్ లాక్ లు చేయలేకే అనుపమ పరమేశ్వరన్ తో



పాటు మరి కొంత మంది ఈ మూవీ నుంచి వెళ్లిపోయారట. అయితే ఈ ప్రాజెక్ట్ లోకి ఫైనల్ గా అనుపమ పరమేశ్వరన్ తిరిగి వచ్చినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. పలు సమస్యల కారణంగా ఈ ప్రాజెక్ట్ నుంచి వెళ్లిపోయిన అనుపమ పరమేశ్వరన్ తిరిగి మళ్లీ ఈ టీమ్ లో చేరడానికి ప్రధాన కారణం రెమ్యునరేషన్ అని తెలుస్తోంది. ఈ మూవీ కోసం అనుపమ పరమేశ్వరన్ రూ. 1.75 కోట్ల పారితోషికం డిమాండ్ చేసిందట. అంత మొత్తం ఇవ్వడానికి రెడీ అయిపోవడం వల్లే అనుపమ పరమేశ్వరన్ మళ్లీ ఈ ప్రాజెక్ట్ లోకి వచ్చేసిందని ఇన్ సైడ్ టాక్. డిసెంబర్ 25 నుంచి అనుపమ పరమేశ్వరన్ 'టిల్లు 2' సెట్ లోకి ఎంటర్ కానుందట.


# కథ నచ్చితే దర్శకుడి ప్లాపులు పట్టించుకోను: రవితేజ



మాస్ మహారాజ్ రవితేజ దర్శకుడు త్రినాథ నక్కిన కాంబినేషన్లో 'ధమాకా' మూవీ తెరకెక్కింది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రేపు థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే మూవీ మేకర్స్ సినిమా ప్రమోషన్స్ పై స్పీడ్ పెంచారు. ఇప్పటికే ప్రీ రిలీజ్ వేడుకను జరుపుకున్న 'ధమాకా' మూవీ అభిమానుల్లో సినిమాపై భారీ అంచనాలు పెంచేసింది. 'ధమాకా' మూవీలో రవితేజకు జోడిగా శ్రీలీల నటిస్తుంది. ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా హీరో రవితేజ ఓ టీవీ ఛానల్ ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. దర్శకుడి హిట్.. ఫ్లాప్ ఆధారంగా అతడి సామర్థ్యాన్ని మనం అంచనా వేయలేమని రవితేజ తెలిపారు. తనకు కథ నచ్చితే దర్శకుడి పాత సినిమాలను ఫలితాలను పరిగణలోకి తీసుకోనని చెప్పారు. ప్రీ ప్రొడక్షన్ సమయంలో మాత్రమే కొన్ని సూచనలు చేస్తానని చెప్పాడు. ఒక్కసారి కథ లాక్ అయిన తర్వాత తాను అందులో జోక్యం చేసుకోనని రవితేజ తెలిపారు. అయితే ఏదైనా ఛాన్స్ దొరికితే మాత్రం స్క్రిప్ట్ లో మెరుగుదల కోసం చూస్తామని చెప్పాడు. కుర్ర హీరోయిన్ శ్రీలీల గురించి మాట్లాడుతూ ఆమె త్వరలోనే స్టార్ హీరోయిన్ గా మారుతుందని జోస్యం చెప్పాడు. తాను అందంగా ఉండటమే కాకుండా నటనతోనూ ఆకట్టుకుంటుందని తెలిపాడు. శ్రీలీలకు తన వాయిస్ పెద్ద బలం కానుందని చెప్పాడు. అలాగే టీజీ విశ్వ ప్రసాద్.. వివేక్ కూచిబోట్ల వంటి ఫ్యాషన్ ఉన్న మేకర్స్ తో కలిసి పని చేయడం ఆనందంగా ఉందన్నారు. వీరిద్దరితో పని చేయడం చాలా కంఫర్ట్ గా ఫీలైయ్యానని.. మరిన్ని సినిమాలు వీరితో కలిసి పని చేసేందుకు ఎదురు చూస్తున్నట్లు రవితేజ తెలిపాడు. కాగా రవితేజ యంగ్ దర్శకులను ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందంజలో ఉంటాడు. ఫ్లాప్ ఇచ్చిన దర్శకులకు సైతం మళ్లీ అవకాశాలు ఇచ్చిన ప్రోత్సహించేవారు. 'ధమాకా' మూవీ రేపు రిలీజ్ కానుండగా ఆయన చేతిలో ఇప్పటికే నాలుగైదు సినిమాలు ఉన్నాయి.

# భళా లెక్కల మాస్టారూ భళా!

టాలీవుడ్లో తమ వద్ద వర్క్ చేసిన అసిస్టెంట్ లని దర్శకులుగా నిలబెట్టడంలో కొంత మంది స్టార్ డైరెక్టర్ లు గత కొంత కాలంగా విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. తమ వద్ద వర్క్ చేసి పని నేర్చుకున్నారని వదిలేయడం లేదు. తమ శిష్యుల్నిదర్శకులుగా నిలబెట్టే బాధ్యతల్ని కూడా భుజానికెత్తుకుంటున్నారు. ఆ యా ప్రాజెక్ట్ లలో నిర్మాణ భాగస్వాములుగా కూడా మారి తమ శిష్యులకు అండగా నిలుస్తూ వారి కెరీర్ లకు బంగారు బాట వేస్తున్నారు. ఎంతో కాలంగా తమతో కలిసి నడిచిన శిష్యులకు అన్నీ తామై ముందు నిలుస్తున్నారు. గతంలో దాసరి నారాయణారావు కె. రాఘవేంద్రరావు సాగర్ వంటి పలు దర్శకులు మాత్రమే తమ వద్ద వర్క్ చేసిన అసిస్టెంట్ లని దర్శకులుగా ప్రమోట్ చేసే ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు అదే పంథాలో తమ వద్ద దర్శకత్వ శాఖలో పని చేసిన అసిస్టెంట్స్ ని దర్శకులుగా పరిచయం చేస్తూ అది తమ బాధ్యతగా భావిస్తున్నారు వి.వి.వినాయక్ సుకుమార్. ఇందులో వి.వి.వినాయక్ తన వద్ద డైరెక్షన్ టీమ్ పని చేసిన వారి కోసం పలువురు నిర్మాతలకు ఫోన్ లు చేసి మరీ రికమెండ్ చేస్తున్నాడు. అయితే స్టార్ డైరెక్టర్ సుకుమార్ మాత్రం ఈ విషయంలో మరింత ముందుకు వెళ్లి తన వద్ద డైరెక్షన్ టీమ్ లో వర్క్ చేసిన వారిని దర్శకులుగా పరిచయం చేసే పనిలో వున్నారు. కొంత మంది శిష్యుల్ని దర్శకులుగా పరిచయం చేస్తూనే ఇప్పటికే దర్శకులుగా పరిచయం అయిన వారిని డైరెక్టర్లుగా నిలబెట్టే పని కూడా చేస్తున్నారు.



ఇప్పటికే 'కరెంట్' మూవీతో దర్శకుడిగా పరిచయం అయిన పల్నాటి సూర్య ప్రతాప్ ని 'కుమారి 21 ఎఫ్'తో వార్తల్లో నిలిచేలా చేసిన సుకుమార్ ప్రస్తుతం అతన్ని మెయిన్ స్ట్రీమ్ డైరెక్టర్ల జాబితాలోకి తీసుకురాబోతున్నారు. ఇందు కోసం తను కూడా నిర్మాణ భాగస్వామిగా వ్యవహరిస్తూ '18 పేజెస్' మూవీని నిర్మించిన విషయం తెలిసిందే. నిఖిల్ అనుపమా పరమేశ్వరన్ హీరో హీరోయిన్ లుగా నటించిన ఈ మూవీకి జీఏ2 పిక్చర్స్ వన్ ఆఫ్ ద పార్ట్నర్ గా వ్యవహరించింది. వన్ నేనొక్కడినే రంగస్థలం పుష్ప సినిమాలకు కథా రచనలో పల్నాటి సూర్య ప్రతాప్ .. సుకుమార్ కు సహకారం అందించాడు కూడా. అలాంటి తనని దర్శకుడిగా నిలబెట్టాలని సుకుమార్ ప్లాన్ చేస్తున్నాడు. '18 పేజెస్' సక్సెస్ అయితే సుకుమార్ అనుకున్నట్టే దర్శకుడిగా నిలబడే అవకాశం వుంది. ఇదే తరహాలో మరో శిష్యుడు బుచ్చిబాబు సానని కూడా 'ఉప్పెన'తో దర్శకుడిగా పరిచయం చేసిన సుకుమార్ రెండవ సినిమాకు కూడా సహ నిర్మాతగా వ్యవహరిస్తూ రామ్ చరణ్ తో ఈ ప్రాజెక్ట్ ని సెట్ చేయడంలో ప్రముఖ పాత్ర పోషించడం విశేషం.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

## స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com